Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 28 Issue No : 28 | గురువారం Thursday | డిసెంబర్ 25, 2025 25 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## క్యూనెక్స్ పేరుతో కోట్లు కొట్టేసి

# బోర్డు తిప్పేశాడు..!

### ఎం.ఆర్ పల్లి పోలిస్ స్టేషన్ పరిధిలో లైసెన్సుల్లేని ట్రేడింగ్ కంపెనీ

- ఇంటర్నేషనల్ మోసాలు ఎం.ఆర్ పల్లి పోలీసులపై బాధితుల తీవ్ర ఆరోపణలు
- బిట్‌కాయిన్ ట్రేడింగ్ పేరుతో రూ.500 కోట్ల మోసం..? బాధితుల లబోదిబో
- అధిక వడ్డీ ఆశే శాపం..! క్యూనెక్స్ స్కాంలో వందల కుటుంబాలు రోడ్డున
- లైసెన్సుల్లేని ట్రేడింగ్ కంపెనీలతో కోట్లు దండుకున్న ఆనంద్ రెడ్డి










ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి (ఎం.ఆర్ పల్లి) :

డబ్బులు పెరుగుతాయనే ఆశతో పెట్టుబడి పెట్టిన ఓ సామాన్య కుటుంబం. పిల్లల చదువులకు, ఆరోగ్య అవసరాలకు పనికొస్తుందని నమ్మకం. అధిక లాభాలు వస్తాయన్న మాటలు.. నెలలు తిరిగాయి.. అసలు లేదు.. వడ్డీ లేదు ఫోన్ చేస్తే స్పందన లేదు ఆఫీస్‌కు వెళ్తే తాళం అప్పుడే తెలిసింది తాము పెట్టిన డబ్బులు కాదు తమ జీవితాలే మోసపోయా యని. ఇది ఒక్క కుటుంబం కాదు హైదరాబాద్, విజయవాడ, తిరుపతి నగరాల్లో వందలాది కుటుంబాల ఆవేదన..

ఇంకా బాధితులు తెలిపిన పూర్తివివరాలకు వెళ్తే....

క్యూనెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో పాటు ఫారెఎక్స్ ట్రేడింగ్, బిట్ కాయిన్ మైనింగ్ ఇండియా వంటి పలు పేర్లతో ముఖ్య పట్టణాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసి, సామాన్య ప్రజల నుంచి కోట్ల రూపాయలు దండుకొని బోర్డు తిప్పేసిన ఎం.ఆర్ పల్లి పోలిస్ స్టేషను పరిధిలో ఓ మోసగాడు ఆనంద్ రెడ్డి బాగోతం క్రమంగా వెలుగులోకి వస్తోంది. చదువు ఇంటర్ ఫెయిల్ అయినప్పటికీ ఆర్థిక మోసాల్లో ఇంటర్నేషనల్ స్థాయిలో వ్యవహరించాడని బాధితులు ఆరోపిస్తున్నారు.

- మిగతా 2లో..



## వైఎస్ జగన్‌కు

# అస్వస్థత..

- పులివెందుల కార్యక్రమాల రద్దు
- జ్వరంతో బాధపడుతున్న జగన్
- వైద్యుల సూచనతో ఇవాళ విశ్రాంతి
- కోలుకున్న తర్వాత తిరిగి కార్యక్రమాలు

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,పులివెందుల : ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఆయన జ్వరంతో బాధపడు తున్నట్లు సమాచారం. ఆరోగ్య పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకుని వైద్యులు ఆయనకు పూర్తి విశ్రాంతి అవసరమని సూచించారు.



## వైకుంఠ ద్వార దర్శనాలపై అసత్య ప్రచారాలు

# నమ్మవద్దు


- తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం
- ఆరోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనం ఉండదు
- భక్తులను తిరుమలకు రావద్దని చెప్పే అధికారం ఎవ్వరికీ లేదు
- చివరి ఏడు రోజుల్లో టోకెన్ పొందలేని భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం చేసుకునే అవకాశం
- టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

2 పేజీలో..

# తగ్గేదెలే..

- వైద్యంలో రాజీలేదు
- పీపీపీ విధానంపై ముందుకే
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి
- కేంద్ర మార్గదర్శకాల మేరకు విజీఎఫ్‌కు నిర్ణయం
- వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు
- టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి
- ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: పేదలకు నాణ్యమైన మెడికల్ విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ఎక్కడా రాజీ పడేది, వెనక్కి తగ్గేది ఉండదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన

# పవన్ కళ్యాణ్

- ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ
- కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత
- వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్



ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు.

ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు.

2 పేజీలో..

## కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి

# పార్థసారథి ఫైర్

- ఏపీకి వస్తున్న పెట్టుబడులపై కేసీఆర్ వ్యాఖ్యలను తప్పుబట్టిన పార్థసారథి
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని మండిపాటు
- రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ గురించి, ఏపీకి వస్తున్న పెట్టుబడుల గురించి కేసీఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరమని మండిపడ్డారు. భాష, యాస, ప్రాసలపై పట్టు ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని అన్నారు.



2 పేజీలో..

విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీకి వస్తున్న పెట్టుబడులపై మీకు ఏవైనా అనుమానాలు ఉంటే... వాటిని పారదర్శకంగా మీకు చూపిస్తామని కేసీఆర్ కు పార్థసారథి సూచించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారు తెలంగాణలో

# బెజవాడ 40 డివిజన్ చిత్రాలే చిత్రాలు...





## ఆహా మీరేమి ఆధికారులండి..!

- ఇళ్ళు లాడ్జీ ఒకటిగా చేశారుగా
- నిర్మాణం చేపట్టేది లాడ్జీ కోసం
- అనుమతులు మాత్రం ఇంటి కోసం
- ఇది భవాని టీపీఓ ప్రత్యేక మునిసిపల్ చట్టమనుకోవాల
- లేక అడిగే వాడు లేడన్న ధీమా
- ఇంత అచేతనంగా ఉన్నారా పట్టణ ప్రణాళిక విభాగం
- లేక ముడుపులతో కళ్ళు బైలు కమ్ముకున్నాయా
- అవినీతి మత్తులో ఏది ఇల్లు ఏది లాడ్జీ అన్నది కనిపించ లేదా
- ఇక్కడకి వచ్చే టీపీఓ లంతా ఇలానే ఉంటారా
- పోయిన వారే మచివారన్న పేరు సార్థకత చేకూరుస్తున్నారా
- చీఫ్ సిటీ ప్లానర్‌కు ఈ చిత్రాలు కనపడలేదా..లేక..?
- ఉత్తుత్తి స్టేట్మెంట్‌లతో ఊక దంపుడు ప్రకటనలిస్తే సరిపోతుందా
- 40 డివిజన్ చిత్రాలే వేరుగా
- కృష్ణ నాయక్ కలం ఇంత గొప్పదా
- హారే కృష్ణ..ఏమిటీ కట్టడాల కథలు

ఏమిటా కృషుడి కట్టడాల కథ..పూర్తి వివరాలు..మీ ప్రజాభూమిలో

## సందు..గొందుల్లో నిర్మాణాలు సక్రమేనా...?

- ఎనిమిది అడుగుల దారిలో ఎంతో అద్భుతమైన కట్టడం
- ప్లాన్ పక్కా అంటున్న ప్లానింగ్ అధికారులు..
- కాగితాల్లోనే పక్కా... ఆచరణలో అంతా డొల్లతనం... - పేదవాడి ఇల్లయితే ఇక అంతే..
- కాసులిచ్చే వారికే కట్టడాలు సక్రమముతాయా..!
- చీఫ్ సిటీ ప్లానర్ చిత్రాలే వేరుగా...
- బ్యుల్డింగ్ ఇన్స్పెక్టర్ మాయే మాయ... - ప్రసాదాల ప్రదీప్ వాటాలు ఇంకా తగ్గవా...!
- రాజకీయాలు ఉంటే ఇంత రోత ఉంటుందా..
- కూటమి ప్రభుత్వంలో కూడా ఇన్ని కుట్రలా...
- సెలవు వస్తే చక చక నిర్మాణాలు... - ఏమిటీ ఈ సందు గొంది నిర్మాణాలు..

మీ ప్రజాభూమిలో వచ్చే సంచికలో...





## జగన్ పాలనలో తిరుమలలో

# మహాపాపాలు

- పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది
- దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు
- భక్తుల సౌకర్యాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించింది
- అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారు
- కూటమి ప్రభుత్వం పని తీరుపై ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుంది
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి : గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అక్రమాలు, మహాపాపాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు.



ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహారాలు జరిగాయని, అవన్నీ ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం స ృష్టించిందని గుర్తుచేశారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంకటేశ్వర స్వామి దర్శనానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భక్తుల

2 పేజీలో..

## సంపాదకీయం

### సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !




ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వీ ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవుతాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.

## వైకుంఠ ద్వార దర్శనాలపై అసత్య ప్రచారాలు నమ్మవద్దు

**ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల :** డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలపై సోషియల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా చైర్మన్ మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ లేని భక్తులకు తిరుమలకు అనుమతి లేదంటూ సోషియల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. భక్తులను తిరుమలకు రావద్దని చెప్పే అధికారం ఎవ్వరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. గత రెండు నెలలుగా వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్ల కోసం టీటీడీ అధికారులు విశేషంగా క ృషి చేస్తున్నారని చెప్పారు. గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేసి వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తోందని తెలిపారు. భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదిలకు ఈ-డిప్ ద్వారా భక్తులకు టోకెన్లు కేటాయించామని చెప్పారు. ఈరోజుల్లో టోకెన్ ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని, టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చని స్పష్టం చేశారు. కాకపోతే టోకెన్ లేని భక్తులకు దర్శనాలు లేకపోవటంతో ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని చెప్పారు. టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2వ తేది నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వామివారిని దర్శించుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు ఆర్టీసీ బస్సుల్లో బ్యానర్లు, తిరుపతిలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బ్రాడ్ కాస్టింగ్, టీటీడీ సోషియల్ మీడియా, ఎస్వీబీసీ, ఇతర మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. టీటీడీ సూచనలు పాటిస్తూ భక్తులందరూ సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని ఈ సందరరేగా చైర్మన్ భక్తులకు తెలియజేశారు.

## వైఎస్ జగన్‌కు అస్వస్థత..



ఈ నేపథ్యంలో ఇవాళ జరగాల్సిన పులివెందుల పర్యటనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఆయన రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వైసీపీ అధికారికంగా వెల్లడించింది. పార్టీ 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా జగన్ ఆరోగ్య పరిస్థితిపై సమాచారం అందించింది. పులివెందుల పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన ఆరోగ్యం పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి నిర్వహిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. వైఎస్ జగన్ త్వరగా కోలుకుని ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ శ్రేణులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## క్యూనెక్స్ పేరుతో కోట్లు కొట్టేసి
# బోర్డు తిప్పేశాడు..!

**బెంగళూరు నుంచి ప్రారంభమైన మోసపు ప్రయాణం...**

ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన ఆనంద్ రెడ్డి జీవనోపాధి లేక అడపాదడపా ఎలక్ట్రిషన్ పనులు చేస్తూ చివరకు బెంగళూరుకు వెళ్లినట్లు బాధితులు చెబుతున్నారు. అక్కడ ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో పరిచయం పెంచుకొని, వారి ద్వారా బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, తిరుపతి వంటి నగరాల్లో క్యూనెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బిట్ కాయిన్ ఇండియా లిమిటెడ్ పేర్లతో లైసెన్సులు లేని ట్రేడింగ్ సంస్థలు ప్రారంభించాడు.

**అధిక లాభాల ఆశ చూపి రూ.500 కోట్ల వరకు వసూలు...?**

అసలు కంటే అధిక వడ్డీ, తక్కువ సమయంలో భారీ లాభాలు అంటూ మాయమాటలు చెప్పి సామాన్యుల నుంచి దాదాపు రూ.500 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాధితుల సమాచారం. కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలకు ఉపయోగపడుతుందనే ఆశతో పెట్టుబడులు పెట్టిన వారు చివరకు లబోదిబోమంటున్నారు.

**పలు పట్టణాల్లో కేసులు బయటపడిన అసలు బాగోతం**

కొన్ని నెలల తర్వాత అసలు, వడ్డీ చెల్లించకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించగా హైదరాబాద్, విజయవాడ, తిరుపతి నగరాల్లో పలు ఫిర్యాదులు నమోదయ్యాయి. విజయవాడలో డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేయడంతో అక్కడ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో కేసులు నమోదు కావడంతో ఆనంద్ రెడ్డి మోసాల తీరు పూర్తిగా బట్టబయలైంది.





**తిరుపతిలో రూ.15 కోట్ల మోసం**

తిరుపతిలో ఎం.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో క్యూనెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో యువతులను అపాయింట్ చేసుకొని వారి ద్వారా సుమారు రూ.15 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాధితులు చెబుతున్నారు. మోసపోయిన బాధితులలో ఒకరు ఎం.శ్రీరాములు నాయక్ ఫిర్యాదు మేరకు ఎం.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి.

**మచిలీపట్నంలో అరెస్ట్..లగ్జరీ జీవితం వెలుగులోకి**

ఎం.ఆర్ పల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలతో మచిలీపట్నంలో ఆనంద్ రెడ్డితో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ఖరీదైన వాచీలు, రెండు స్ప్రెపింగ్ మిషన్లు, మూడు లగ్జరీ కార్లు గుర్తించినట్లు సమాచారం. నిందితులను తిరుపతికి తరలించి రిమాండ్‌కు పంపించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రోలెక్స్ వాచ్లు, ఖరీదైన కారులు స్వాధీన పరచుకున్నట్లు బాధితులు తెలియజేస్తున్నారు. కాని అవి ఏమి అయినట్లు అని బాధితులు అడుగుతున్నారు.

**పోలీసులపై బాధితుల అనుమానాలు**

అరెస్టు సమయంలో ఆనంద రెడ్డి దగ్గర స్వాధీన పరుచుకున్న వస్తువులపై ప్రెస్ మీట్ పెట్టకుండా గోప్యంగా ఉంచడంపై బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడి పెరిగిన తర్వాతే 14 రోజుల అనంతరం ప్రెస్ నోట్ విడుదల చేసినట్లు వారు ఆరోపిస్తున్నారు. ఐదు రోజుల కస్టడీలో ఏ అంశాలపై విచారణ జరిగిందో, బాధితులకు ఎంతవరకు న్యాయం జరిగిందో స్పష్టత లేదని బాధితులు అంటున్నారు.

**ఫిర్యాదులు తీసుకోలేదంటున్న బాధితులు...**

కస్టడీ సమయంలో ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు వచ్చిన వారిని పట్టించుకోకుండా తిప్పి పంపారని, కొందరిని ఆనంద్ రెడ్డితో మాట్లాడించి రాజీ చేసుకునేలా మధ్యవర్తిత్వం చేశారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఆధారాలు చూపించినా కేసులు నమోదు చేయకుండా బెదిరించినట్లు పలువురు బాధితులు చెబుతున్నారు.

**ప్రత్యేక దర్యాప్తు కోరుతున్న బాధితులు...**

లైసెన్సుల్లేని ట్రేడింగ్ కంపెనీలతో కోట్ల మోసాలు చేసిన వ్యక్తిపై పోలీసులకే ఎందుకింత సానుభూతి అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. తిరుపతిలోనే రూ.15 కోట్లకు పైగా మోసపోయిన ప్రజలు నిష్పక్షపాతంగా, వేగవంతంగా దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎం.ఆర్ పల్లి పోలీసులపై నమ్మకం లేదని, ఎస్‌బీ లేదా క్రైమ్ పోలీసులతో ప్రత్యేక విచారణ జరిపిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయని బాధితులు కోరుతున్నక్రైమ్ సదరు కేసులో ఎం.ఆర్ పల్లి పోలిసులపై ఆరోపణల గురించి చంద్రగిరి డిఎస్పిను వివరణ కోరగాచంద్రగిరి డిఎస్పీను సదరు ఆనంద రెడ్డి ఆర్థిక మోసాలు కేసు విషయంలో బాధితులు ఇస్తున్న ఫిర్యాదులు ఎం.ఆర్ పల్లి పోలిసులు తీసుకోవడం లేదంటూ వచ్చిన ఆరోపణలపై వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదని అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే నా దగ్గరకు వస్తే ఖచ్చితంగా కేసు నమోదు చేసి విచారిస్తామని తెలిపారు. దానితోపాటు ఆనంద రెడ్డి ఖరీదైన వస్తువులు ఎం.ఆర్ పల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని అవి భయటపెట్టడం లేదు అని బాధితులు ఆరోపిస్తున్నారని తెలియజేయడంతో అందకు స్పందించిన డిఎస్పి బి ప్రసాద్ రావు అలాంటిది ఏదైనా బాధితులు నా ద ృష్టికి తీసుకొని రావాలని ఖచ్చితంగా నా దగ్గరకు వస్తే విచారిస్తానని తెలిపారు.

సదరు కేసు విషయంలో ఎం.ఆర్ పల్లి పోలిసులు పాత్ర గురించి బాధితులు తెలిపిన పూర్తి వివరాలతో మరో కథనంలో

## జగన్ పాలనలో తిరుమలలో మహాపాపాలు

సౌకర్యాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గతంలో తిరుమలలో జరిగిన అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారని, అప్పట్లో టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా వ్యవహరించిన భూమా కరుణాకర్ రెడ్డి పాత్రకు సంబంధించిన అంశాలు కూడా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున వాటిపై ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నప్రసాదాలు, కాటేజీలు, ఇతర సేవలలో జరిగిన అక్రమాలను వెలికి తీస్తున్నామని, ఇకపై ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి సహా అన్ని పదార్థాలను తప్పనిసరిగా పరీక్షించిన తరువాతే వినియోగిస్తున్నామని తెలిపారు. దాతలు అందించే వస్తువులైనా సరే నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాతే స్వీకరిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున 'వైకుంఠం దర్శనం' ద్వారా 90 శాతం పైగా సామాన్య భక్తులకు దర్శన సౌకర్యం కల్పించే చారిత్రాత్మక నిర్ణయం కూటమి ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. తిరుమల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ, సంబంధం లేని ఆరోపణలను కొందరు గత ప్రభుత్వ నేతలు మీడియాకు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ వంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు అతిపెద్ద తప్పుగా ప్రజలు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, మంచి పరిపాలన అందిస్తున్నామని చెప్పారు. డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు, పరిశ్రమల పెట్టుబడులు, సీఐ సదస్సుల ద్వారా కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం రాష్ట్ర అభివ ృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఒక విశ్వసనీయ పెట్టుబడి గమ్యస్థానంగా మారుతోందని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇస్తూ పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు.

కొత్త పోర్టులు, షిప్ బిల్డింగ్ యార్డులు, ఐదు కొత్త విమానాశ్రయాల నిర్మాణ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, నెల్లూరు ప్రాంతంలో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. పెట్టుబడిదారులను భయపెట్టే విధంగా ప్రతిపక్ష నేతలు మాట్లాడటం దురద ృష్టకరమని, ఇలాంటి బెదిరింపులకు ఇన్వెస్టర్లు భయపడరని స్పష్టం చేశారు.


ప్రజలు ఇప్పటికే వైఎస్సార్ పార్టీని తిరస్కరించారని, 150 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్య రాజకీయాలకు చోటు లేదని, ప్రజలే అన్నిటిని గమనిస్తున్నారన్నారు.

గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్‌అండ్‌బీ శాఖను పునరుజ్జీవింపజేసి, ఒక్క ఏడాదిలోనే మూడు వేల కోట్ల రూపాయల విలువైన రహదారి పనులకు అనుమతులు తెచ్చామని తెలిపారు. గుంతలు లేని రహదారుల లక్ష్యంతో సంక్రాంతి నాటికి ప్రధాన పనులు పూర్తి చేస్తామని, జూన్ చివరికి అన్ని పెండింగ్ రహదారులను పూర్తి చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.

అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతాలు తీసుకోవడం సరైంది కాదని, సమస్యలపై చర్చించాలంటే సభకు రావాలని ప్రతిపక్షానికి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, సంక్షేమం%--%అభివ ృద్ధి రెండింటిలోనూ ప్రజలు సంత ృప్తిగా ఉన్నారని చెప్పారు. ఈ సందరరేగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## తగ్గేదెలే...

మొదటి పేజీ తరువాయి



విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని.. పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందుకువెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

**పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్**

సమీక్ష సందరరేగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థిక సహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద... సామాజిక-ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్య రంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60 శాతం ఆర్థిక మద్దతులో చెరో 30 శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. వీజీఎఫ్ ద్వారా అరుణాచల్ ప్రదేశ్, ఝూర?ండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఆరోగ్య మౌలిక వసతుల అభివ ృద్ధికి కేంద్రం పీపీపీ విధానాన్ని ప్రోత్సాహిస్తోందని అధికారులు వివరించారు. దీని ద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల వంటి కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివ ృద్ధి వేగవంతం కావడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయ పడినట్లు అధికారులు ముఖ్యమంత్రి ద ృష్టికి తెచ్చారు.

**ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి టెండర్ల దాఖలు :**

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహా ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6వ తేదీన నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు.

**క్షేత్ర స్థాయిలో బిడ్డర్ల పర్యటన :**

అయితే కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారన్న విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబు ద ృష్టికి తెచ్చారు. కొందరు రెండవ ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని... బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం అక్టోబర్ 23న నిర్వహించిన రెండవ ప్రీ-బిడ్ సమావేశంలో కూడా బిడ్డర్లు పాల్గొన్నారని... రెండు దశల ప్రీ-బిడ్ సమావేశాల అనంతరం నాలుగు సంస్థలు మరింత సమాచారం కోరాయని అధికారులు వివరించారు.

ప్రతి ప్రాజెక్టుకు గరిష్టంగా 50 ఎకరాల కేటాయింపు, డిజైన్ల వివరాలు వంటి అంశాలపై చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని... %చీవీజ% నిబంధనలు అనుసరించి, భూమిని సమర్థవంతంగా వినియోగించుకునేలా డిజైన్లను రూపొందించుకునే స్వేఛ్ఛ ఇవ్వాలని, కన్సార్టియం సభ్యుల సంఖ్యను 2 నుండి 3కి పెంచాలని కూడా బిడ్డర్లు కోరితే అంగీకరించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇదే సందరరేలో ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ముందుకు వచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకుని కాలేజ్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను సూచించారు. అలాగే మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు... బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సంజీవని ప్రాజెక్టుపై సమీక్ష :**

కుప్పంలో పైలెట్ గా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలు పైనా సీఎం అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని సీఎం ఆరా తీశారు. కుప్పంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ... వాటికి పరిష్కారం చూపేలా చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు ఇచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి పార్ధసారథి ఫైర్

కూడా పెట్టుబడులు పెట్టారని చెప్పారు. రెండు రాష్ట్రాలు అభివ ృద్ధి చెందాలనేదే తమ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని... ఈ విషయాన్ని ఆయన ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి అమరావతిని అభివ ృద్ధి చేస్తుంటే... మీరు ఇలా మాట్లాడటం తగదని అన్నారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం

**ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నాం:- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్**

**హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని చర్చించామని వెల్లడి**

**సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం రుషికొండపై ఉన్న 9 ఎకరాలకు గానూ 7 ఎకరాల్లో ఎలా నిర్మాణాలు చేయకూడదు..మిగిలిన 2 ఎకరాలు ఎలా వినియోగించాలన్న అంశంపై సుదీర్ఘంగా చర్చించాం**

**డిసెంబర్ 28న మరోసారి భేటీ.. కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3 భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హోటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్ లైన్ జీవోఎం మీటింగ్ లో చర్చిస్తామన్నారు.ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నామన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మంత్రులు విమర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హోటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్ లోని చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్ర మాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం తదుపరి భేటీలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రుషికొండ ప్యాలెస్ వైట్ ఎలిఫెంట్ లా మారిందని విమర్శిం చారు. మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మూడవ మంత్రివర్గ ఉపసంఘ భేటీ జరిగిందన్నారు. ప్రస్తుతం రుషికొండ ప్యాలెస్ పై తలబద్దలు కొట్టుకోవడానికి గత ప్రభుత్వ దుర్మార్గం కారణమైందన్నారు. పర్యాటక శాఖకు ఏటా రూ. 7కోట్ల అత్యధిక ఆదాయాన్ని తెచ్చే రిసార్ట్స్ స్థానంలో భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని తద్వారా ఆదాయం కోల్పోగా ప్రతి నెలా రూ. 25 లక్షల నిర్వహణ భారం పర్యాటక శాఖపై పడిందన్నారు. అందుబాటులో ఉన్న ల్యాండ్ లోనే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, ప్రజలకు సందర్శనార్థం ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సముద్రం ఆటుపోటుల వల్ల రుషికొండ కింద ఉన్న 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. 9 ఎకరాలు ఉందని ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందన్నారు. సీఆర్ జెడ్ నిబంధనలను పరిశీలించిన అనంతరం కొండపై 60వేల చదరపు అడుగుల్లో నిర్మాణానికి అనుకూలంగా ఉందని తెలిసిందన్నారు. దాన్ని ఎలా వినియోగించాలనే అంశంపై పలు సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ వయబుల్ ప్రాజెక్టుపైనే తాము దృష్టి సారించామన్నారు. ప్రధానంగా సంబంధిత స్థలంలో రూమ్స్ నిర్మించి హాస్పిటాలిటీకి వినియోగిస్తే బాగుంటుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించుకోవాలన్న దానిపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.



## పిళ్ళా శ్రీనివాసరావును పరామర్శించిన ఎంపీ కేశినేని చిన్ని



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ, తెలుగుదేశం నాయకులు పిళ్ళా శ్రీనివాసరావు మాతృమూర్తి పిళ్ళా నూకమ్మ ఇటీవల మరణించగా పిళ్ళా శ్రీనివాసరావు (పి.సి)ను బుధవారం ఉదయం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నూకమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పిళ్ళా శ్రీనివాసరావు, ఆయన కుటుంబ సభ్యులను ఎంపీ కేశినేని చిన్ని ఓదార్చారు.

శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో కొత్త అమ్మవారి గుడి దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, బీసీ నాయకులు ఎన్ వి రావు, బాయన శేఖర్ బాబు, పోతిన వెంకట మహేష్, తెలుగుదేశం 50వ డివిజన్ అధ్యక్షులు కుప్పల గంగాధర్ రెడ్డి, 49వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బడుగు వెంకన్న, నగరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెవర సాయి సుధాకర్, కూటమి నాయకులు బొల్లి ప్రసాద్, వడిపిన రాము, ప్రభుదాస్, తదితరులు ఉన్నారు.

## మైనారిటీ ఆస్తులపై లీజు పేరుతో దోపిడి : కూటమి ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

రాష్ట్రంలోఅంజుమన్–ఏ ఇస్లామియ సంస్థ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తే ఉరుకునే ప్రసక్తే లేదురాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనారిటీ కార్యదర్శి .బాజీ బాబాఐటి పార్క్ పేరుతో ముస్లింల సంపదను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నంను విరమించుకోవాలని కూటమీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము1915వ సంవత్సరంలో అంజుమన్–ఏ ఇస్లామియా సంస్థకు చిన్న కాకానిలో సర్వే నంబర్ 187/1, 201/ఏ,బి, 201/2బి, 202/బి, 203/ఏ,బి, 204/ఏ, సి అండ్ డి, 222/2 ఏ, అండ్ 2బి నంబర్లలోగల 81.23 ఎకరాల భూమిని ముస్లిం సమాజ అభ్యున్నతి కోసం దాతలు ఇవ్వడం జరిగిందిఈ భూమిని ఇచ్చిన పూర్వీకులు దాత అంజుమన్–ఎ–ఇస్లామ ియాకు ఇచ్చే సమయంలో నే నాలుగు అంశాల పై ముస్లింలకు వినియోగించాల్సిందిగా కోరడం జరిగింది.

వక్ఫ్‌బోర్డుకు ఐటీ శాఖ మంత్రి ఓఎస్డి, పర్సనల్ పి.ఎ వక్ఫ్‌బోర్డుకు ఈ 81.23 ఎకరాల భూమిలో 71.57 ఎకరాల భూమిని ఐటీ పార్క్ కోసం ఇవ్వల్సిందిగా కోరడంతో రాష్ట్ర వక్ఫ్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ (సిఈఓ) వక్ఫ్ బోర్డు ఛైర్మన్, గుంటూరుతూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే ఎందుకంతా హాడా వుడిగా వక్ఫ్‌బోర్డు కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది సమాధానం చెప్పాలివక్ఫ్ బోర్డు కమిటీ కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే వక్ఫ్ స్థలాన్ని లీజుకు ఇచ్చే అధికారం ఉంటుందన్న విషయాన్ని ఎలా మరిచారు..

ఇష్టం వచ్చినట్లు 30,40 ఏళ్ళు ఎలా చేస్తారు అంతా మీ ఇష్టమేనా, మూడు సంవత్సరాలు మించి లీజుకు ఇవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వఅనుమతిఉండాలన్న కనీస జ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారుచిన్న కాకాని అంజుమన్–ఏ–ఇస్లామియా సంస్థకు సంబందించిన 81.23 ఎకరాల స్థలాన్ని ఐటీ పార్క్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే యోచనను విరమించుకోని పక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టనం దృష్టికి తీసుకు వెళ్ళి రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయాన్ని ముస్లిం సంఘాలతో కలిసి ముకుమడిగా ముట్టడించడానికి కూడా వెనుకాడము అని తెలియజేసినారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని.. అయినా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సమన్వయ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల తో పాటు మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతిని ధులతో కలిసి త్రైమాసిక తనిఖీలు నిర్వహించడంలో భాగంగా గా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ త్రైమాసిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఎదుపాటి రామయ్య (తెలుగుదేశం), వై.ఆంజనేయ రెడ్డి (వై.ఎస్.ఆర్.సి.పి), బొంతు కృష్ణారెడ్డి (బీజేపీ), బొర్రా కిరణ్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.





## సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు సురవరం వీరారెడ్డి

పెద్ద దోర్నాల ప్రజాభూమి

క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా దోర్నాల క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు దోర్నాల మండలం బిజెపిమాజీ అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఏసుప్రభువుచూపిన మార్గం,శాంతి, సహనం,ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు.భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ పర్వదినాన్ని జరుపుకోవాలని వీరా రెడ్డి ఆకాంక్షించారు.ఈ క్రిస్మస్ పండగ మీ జీవితాల్లో కొత్త ఆనందాన్ని ప్రతి ఒక్కరు పంచుకోవాలని అన్నారు. ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వీరా రెడ్డి ఆకాంక్షించారు.

## పర్యాటక అభివృద్ధిలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్

**పర్యాటక అభివృద్ధిలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ - వినూత్న నమూనాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం- హోమ్‌స్టేలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి- క్యాలెండర్ ప్రకారం పర్యాటక కార్యక్రమాలు- జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తికి నుగు ణంగా పర్యాటక రంగ అభివృద్ధికి కూడా సమష్టిగా కృషిచేయాల్సిన అవసర ముందని, టూరిజంలో వినూత్న నమూ నాలను ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ (డీటీసీ) సమావేశం జరిగింది. పర్యాటక శాఖ అధికారులతో పాటు ట్రావెల్స్, బోటిం గ్ అసోసియేషన్ల ప్రతినిధులు హాజరై న ఈ సమావేశంలో కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్, హోమ్‌స్టేలు, పర్యాటక ఈవెంట్లు, ట్యాక్సీ యాప్ తదితరాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు తీసు కున్న నిర్ణయాల సత్వర అమలుకు చర్య లు తీసు కో వాల న్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడిదారులకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. పర్యాటక రంగ సుస్థిర అభివృద్ధికి, స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా ఆర్థిక ఫలాలు అందించడంలో హోమ్‌స్టేలు కీలకపాత్ర పోషిస్తా యని.. వీటిపై ఔత్సాహికులకు అవగా హన కల్పించి, రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పర్యాటక సేవలు, ప్రత్యేక ప్యాకేజీలకు సంబంధిం చిన సమస్త సమాచారం అందుబాటులో ఉన్న ట్యాక్సీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నా మ న్నా రు. ప్రతి ఆటో, ట్యాక్సీ లోనూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, ప్యాకేజీలకు సంబంధిం చిన బ్రోచర్ అందుబాటులో ఉండేలా చర్య లు తీసుకోవాలన్నారు. డిజిటల్ కంటెం ట్ ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొండ పల్లి ఎక్స్‌పీరి యన్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయా లని.. హౌస్ బోట్, హెలీ టూరిజం తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. డిమాం డ్ దృష్ట్యా వీలైనన్ని ఎక్కువ హౌస్ బోట్‌లు ఏర్పాటుచేసేలా ఔత్సాహికులను ప్రోత్స హించాలన్నారు. జనవరి 8 నుంచి మూడు రోజులపాటు జరగ నున్న ఆవకా య్ సినిమా, సంస్కృతి, సాహి త్యాల అమరావతోత్సవాన్ని విజయ వంతం చేసేందుకు టూరిజం అధికారులు సమష్టిగా కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో పర్యాటక శాఖ ఆర్‌డీ వైవీ ప్రసన్న లక్ష్మి, ఎన్‌టీఆర్ జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ ఈఈ ఎం.శ్రీని వాసరావు, బీఐటీసీ ఈడీ జి.ఉమామ హేశ్వరరావు, డా. తరుణ్ కాకాని (అమరావతి బోటింగ్ క్లబ్), వాటర్ ఫ్లీట్ జీఎం నాంచారి, డీఆర్‌డీఏ, మెప్మా తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## త్వరలోనే సినిమా టికెట్ రేట్లకు ఒకే జీవో ఉండేలా నిర్ణయం:- మంత్రి కందుల దుర్గేష్

**సామాన్యులకు భారం లేకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా త్వరలోనే నిర్ణయం**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్ పై చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పాన్ ఇండియా దాటి పాన్ వరల్డ్ అయిందని అన్నారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు.



వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్, ఏపీ ఎస్ ఎఫ్ టీవీ మరియు టీడీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లా డిపార్ట్ మెంట్ సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సమీక్షా సమావేశం ఇవాళ జరిగిందన్నారు. మల్టీప్లెక్స్ లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతుబద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. సమగ్రంగా చర్చించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకు పాత జీవో ప్రకారం హోం శాఖ ద్వారా సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నామని, ప్రస్తుతం లో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఏపీలో చిత్రీకరణ జరపాలన్న అంశంపై నిబంధనలు నిర్ణయిస్తామన్నారు. షూటింగ్ లతో పాటు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయాలుంటాయన్నారు. ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్న తర్వాత త్వరలోనే కొత్త జీవో జారీ చేస్తామన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత నిర్మాతలకు ప్రభుత్వం అండగా ఉండేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇండియాలో ఏపీని చలచిత్ర నిర్మాణానికి ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. అంతకుముందు కమిటీ సభ్యులు దర్శకులు జాస్తి ధర్మతేజ, డిస్ట్రిబ్యూటర్ నక్కల పూడి సాయిబాబు, ఫిల్మ్ ప్రొడ్యూసర్ కూచిబట్ల వివేక్, ఎగ్జిబిటర్ లు సోంపల్లి శివ ప్రసాద్, అలంకార్ ప్రసాద్ తదితరులు మంత్రి దుర్గేష్ తో పేషీలో భేటీ అయి తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం మంత్రి దుర్గేష్ ను సత్కరించారు.

## పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించండి



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ప్రజల సమస్యలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్- "పుర మిత్ర" ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ప్రజలు తమ సమస్యను అధికారులకు తెలియ చేయవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధ వారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో పురమిత్ర యాప్ పై ప్రజలందరికీ తెలియజేయాలని, వారికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చని, అధికారులు వెంటనే స్పందించి ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు.

సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## బట్టు విద్యా సంస్థల నందు ఘనంగా సెమీ క్రిస్మస్

పెద్ద దోర్నాల ప్రజాభూమి





దోర్నాల మండలం స్థానిక బట్టు విద్యా సంస్థల నందు కళాశాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గాకేక్ కట్ చేసి ఒకరినొకరి తినిపించుకున్నారు. ఈకార్యక్రమానికిముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై ఎస్.వెంకట రమణయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రేమ,శాంతి,త్యాగం, మానవ త్వానికి చిరునామా క్రీస్తు తత్వం అని అన్నారు.బట్టు విద్యాసంస్థల చైర్మన్ బట్టు రమణారెడ్డి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని అన్నారు. ఏసుప్రభు ఏసుప్రభు బోధించిన ప్రేమ క్షమాపణ ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు.ఈకార్యక్రమంలో భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బట్టు సుధాకర్ రెడ్డి,కళాశాల సిబ్బంది,బెంజిమెన్, హనోక్,భాష,రిత్విక్ రెడ్డి, డాక్టర్. ప్రసాద్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్ సురేష్ లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలోబట్టు విద్యాసంస్థల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి తోడ్పాటు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన జి. శశాంక్ కుటుంబానికి సుమారు రూ.2,24,100 చెక్కును, వట్టిగుడిపాడు గ్రామానికి చెందిన కె. తిరుపతిరావు కుటుంబానికి సుమారు రూ.1 లక్ష చెక్కును రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అందజేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని, వైద్యం కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం భారీ నిధులు కేటాయిస్తున్నదని తెలిపారు. ఇప్పటికే వైద్యం చేయించుకున్న వారు తమ వైద్య బిల్లులను సమర్పిస్తే సహాయం పొందవచ్చని చెప్పారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు మంత్రి పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరిశెట్టి గూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మరియు వీరిశెట్టి గూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం మండలంలో వరి పంట అనంతరం మొక్కజొన్న పంట ప్రధాన పంటగా సాగు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం పంట విత్తనం నాటే దశ నుండి 30 రోజుల దశలో పంట ఉందని, ఈ దశలో ముఖ్యంగా మొక్కజొన్న కాండం తొలుచు పురుగు పంటను ఆశిస్తుందని తెలిపారు. ఈ పురుగును పొలంలో గమనించిన వెంటనే తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని లేకపోతే నష్టం ఎక్కువగా వాటిల్లుతుందని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమామెక్టిన్ బెంజాయేట్ 5%మందు 100 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేదా క్లోరంట్రానిలిప్రోల్ 80 మిల్లీమీటర్లు, ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. అవసరం మేరకు మాత్రమే మరియు మోతాదు మేరకు మాత్రమే రసాయనిక పురుగుమందులు వినియోగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతు పాల్గొన్నారు.

## పేదల పక్షాన అహర్నిశలు శ్రమించి పనిచేసే ఏకైక పార్టీ సిపిఐ –జిల్లా కార్యదర్శి మన్నవ.





ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు.

బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించి పనిచేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు.

ఈనెల 26తో భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నామనీ, మండలంలోని పూచీరాలకాలనీ శాఖలో బుధవారం శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కృష్ణ చైతన్య, సీనియర్ నాయకులు ఎండి మునీర్ జెండా ఆవిష్కరణలు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడుతూ, 100 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలలో అనేక ఒడిదుడుకులు తట్టుకొని పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. వెను తిరగని ఉద్యమాలతో ఆనాటి స్వాతంత్ర సాధనకు మొదలుకొని పేద, బడుగు, బలహీన వర్గాల కొరకు నేటికీ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. బూర్జువ పార్టీల అవినీతి రాజకీయంలో పేద ప్రజలు నష్టపోకుండా ఎర్రజెండా అండగా నిలిచిందన్నారు. అనేక ఉద్యమాలతో ప్రజా శ్రేయస్సు కొరకు ఆనాడు సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. రైతాంగం కార్మిక వర్గాల వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని లేకుంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. మండలంలోని అన్ని శాఖల్లో శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్ర మధు, స్థానిక నాయకులు కరటం వెంకటేశ్వర్లు, బంధం అర్జున్, పిట్టా జయ, మచ్చ చంద్రరావు, పిట్టా ముత్యాలు, కాకా ముత్యాలరావు, మచ్చ రామలక్ష్మి, మచ్చ బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఐక్యతతో సోదర భావంతో కలిసి జీవించాలి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. యేసయ్య దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. మన దేశం లౌకిక స్ఫూర్తికి ప్రతీకగా అన్ని మతాల ప్రజలు ఐక్యతతో, సోదరభావంతో కలిసి జీవించాలని పార్థసారధి అన్నారు. యేసయ్య ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో శాంతి, ఆనందం నిండాలని మంత్రి కోరుకున్నారు.

### వారాహి హైటెక్ బోటు ప్రారంభోత్సవం చేసిన

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,విజయ నాయక్ దంపతులు





ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పోచమ్మ గండి నుండి పేరంట పల్లి విహార యాత్ర చేసేందుకు నూతన టెక్నాలజీతో తయారుచేసిన వారాహి హైటెక్ బోటు ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, బుధవారం ప్రారంభోత్సవం చేశారు. గోదావరి వొంపులు, ప్రకృతి సొగసులు, పాపి కొండలు అందాలు తిలకించేందుకు గోదావరి నదిపై ప్రయాణించే పేరంటపల్లి విహారయాత్ర ఎంతో ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అటువంటి అందమైన ప్రయాణం సురక్షితంగా టూరిస్టులకు అందించాలనే ఉద్దేశంతో నూతన టెక్నాలజీతో భద్రత ప్రమాణాలతో అత్యంత సుందరంగా వారాహి హైటెక్ బోటు తయారు చేయడం జరిగిందని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రేమికులకు ఈ విహారయాత్ర ఎంతో ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందిస్తుందని కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, వారాహి హైటెక్ బోటు యజమానులు కాకుమళ్ళ. మణికంఠ సతీష్, తోట. శ్రీనివాస్, కామిరెడ్డి. నగేష్, చింతలపూడి. బాబి, జనసేన నాయకులు ఏవి. వెంకటేశ్వరరావు, కాకి. అయ్యప్ప, కరిబండి. రాజు, బదిరెడ్డి. రాంబాబు, టీడీపీ నాయకులు పోతరాజు. నరేష్ చౌదరి, కొవ్వాసు. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వీప్ చేయండి

### కోట టీడీపీకి జిల్లా అధ్యక్షులు బడేటి పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

వచ్చే యేడాది ఆరంభంలో జరిగే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కామవరపుకోట మండలంలో టీడీపీ స్వీప్ చేసేలా పార్టీ నాయకులు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపుఇచ్చారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో కోట మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, కోట మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చంటిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ కోట మండలంలో స్థానిక ఎన్నికల్లో టీడీపీ నూటికి నూరు శాతం విజయాలు సాధించేలా అందరూ కలిసి పనిచేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ మాట్లాడుతూ బడేటి చంటి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలో టీడీపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుందని.. చంటి లాంటి సౌమ్యుడికి జిల్లా పార్టీ అధ్యక్ష పదవి రావడం ముదావాహమన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ చంటికి శుభాకాంక్షలు తెలిపారు. మండలం నుంచి కంటిని కలిసిన వారిలో ఘంటా మురళీ, కిలారు సత్యనారాయణ, సొసైటీ ఛైర్మన్లు తూతా బాలు, ఘంటా మాధవరావు, సర్పంచ్‌లు గూడపాటి కేశవరావు, గోరింక దాసు, పసుమర్తి పార్థసారథితో పాటు గూడపాటి మధు, కంఠమనేని అంజిమూర్తి, తూతా లక్ష్మణరావు, బేతిన వెంకట్రావు, జుజ్జూరి బాబ్జి, వేముల హనుమంతరావు, వడ్లమూడి సత్యనారాయణ, అబ్బూరి సాయికృష్ణ, నెక్కలపూడి మల్లిఖార్జునరావు, బొప్పన వీరశేఖర్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గవర పేటలో భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సనాతన హిందూ ధర్మ ప్రచార రథం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామం వారి ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మం ప్రచార ట్రస్టు వారి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సనాతన హిందూ ధర్మ ప్రచార రథం పాలకొల్లులో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించుకొని గవరపేట గ్రామస్తుల ఆహ్వానం మేరకు స్వామివారి రథాన్ని మంగళవారం సాయంత్రం శ్రీ రామాలయం వద్దకు చేరుకొని స్వామివారి సన్నిధిలో కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం సంకీర్తన చారి మరియు సనాతన హిందూ ధర్మ ప్రచార ట్రస్ట్ చైర్మన్ అండ్ మేర్నింగ్ ట్రస్ట్ రథసారథి గాయకుడు శ్రీ కరుటూరి వెంకట శ్రీనివాసరావు గానం చేసిన అన్నమయ్య స్వరార్చన కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి వైభవాన్ని గానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు సంకీర్తనలు విని పరమానందం చెందారు ఈరోజు ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు ప్రతి వీధి పసుపు నీటితో శుద్ధి చేసుకుంటూ గోవిందనామ స్మరణతో కాళ్లకు పాదరక్షలు విడిచి గ్రామాన్ని శుద్ధి చేయించడం జరిగింది. అనంతరం ప్రతి ఒక్కరికి వృద్ధులకు వికలాంగులకు అనారోగ్యంతో ఉన్నవారికి స్వామివారి దర్శనాన్ని కల్పించి ప్రతి ఇంటికి గోవింద నామాలు కుంకమాక్షతలు స్వామివారి ఫొటోస్ ధర్మ ప్రచార రథం ద్వారా ఉచితంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రచార ట్రస్టు చైర్మన్ వెంకట శ్రీనివాసరావు కి గ్రామస్తులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## క్రిస్మస్ సెలబ్రేషన్ లో పాల్గొన్న శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రౌండ్‌లో మంగళవారం రాత్రి హోప్ మినిస్ట్రీస్ – గ్రేస్ మందిర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీస్తు జనన నాటికను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాలకు ప్రతీకగా నిలుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో ఐక్యతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు ఎజ్రా శాస్త్రి, హోప్ మినిస్ట్రీస్ నిర్వాహకులు గడ్డం శామ్యూల్ జాషువాతో పాటు పలువురు నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవితాలకు నిజమైన వెలుగును ఇవ్వగలిగేది విద్య



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

జీవితాలకు నిజమైన వెలుగును ఇవ్వగలిగేది విద్య మాత్రమేనని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. బుధవారం క్లబ్ తరపున సభ్యులు సమకూర్చిన మొత్తం నుండి పాలకొల్లు డిఎన్ఆర్ మహిళా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఇద్దరు పేద విద్యార్థినులు రాయకుదురు గ్రామానికి చెందిన విశ్వనాథం జానకీదేవి మరియు అడవిపాలెం గ్రామానికి చెందిన కంటంశెట్టి దుర్గాభవాని లకు పది వేల చొప్పున 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడంతో పాటు దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న రాజోలు గ్రామానికి చెందిన బోనం హాసిని అనే కళాశాల విద్యార్థినికి 7 వేల రూపాయల మందులు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, సలాది రామచంద్రరావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, మానెం వాసు, ఉనికెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఐదేళ్లలో దళిత ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు

### మంత్రి రామానాయుడు.





ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

వైసిపి ఐదేళ్ల పాలనలో దళిత ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని కనీసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో లక్ష రూపాయల అభివృద్ధి పని జరగలేదని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం మొత్తం మీద 140 కోట్లు వరకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని , వైసీపీ ప్రభుత్వంలో లక్ష రూపాయలు ఖర్చుపెట్టినట్లు చెప్పగలరా అని వైసిపి శ్రేణులను ప్రశ్నించారు. నేడు మళ్ళీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నాయని పనిచేసే ప్రభుత్వానికి, పనికిమాలిన ప్రభుత్వానికి ఇదే నిదర్శనం అన్నారు. పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని, పని చేసే నాయకుడిని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. పాలకొల్లు మండలంలోని బల్లిపాడు గ్రామంలో 68.80 లక్షలతో తాగునీటి సరఫరా పథకం పనులకు మరియు గ్రామంలో 5 లక్షలతో ఇంటర్నల్ సిమెంట్ రోడ్లకు, 20 లక్షలతో సోలార్ పోల్స్ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయు డు మాట్లాడుతూ చిన్నపాటి బల్లిపాడు గ్రామంలో ఏడాదిన్నర కాలంలో 2.54 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోను పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు, తుల రామలిం గేశ్వరరావు, పాములు రజనీ కుమార్, కామి శెట్టి అయ్యప్ప నాయుడు, కలిదిండి రామ చంద్ర రాజు, అందె కోటి వీరభద్రం వడ్డే సోమచంద్రశేఖర్, దండు కాసిరాజు, ఆరేపల్లి వెంకటరమేష్, పనమట కళ్యాణ్ కుమార్, ముద్దుకూరి విజయలక్ష్మి, మామిడి రత్నకుమారి, ఆచంట శ్రీనివాస్, పనమటమావుళ్ళు,యెల్లపు లోకేశ్వర రావు, గ్రామ వైసిపి ఐదేళ్లలో దళిత ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు

**బల్లిపాడు గ్రామంలో 88.80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన......**

వైసిపి ఐదేళ్ల పాలనలో దళిత ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని కనీసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో లక్ష రూపాయల అభివృద్ధి పని జరగలేదని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం మొత్తం మీద 140 కోట్లు వరకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని , వైసీపీ ప్రభుత్వంలో లక్ష రూపాయలు ఖర్చుపెట్టినట్లు చెప్పగలరా అని వైసిపి శ్రేణులను ప్రశ్నించారు. నేడు మళ్ళీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నాయని పనిచేసే ప్రభుత్వానికి, పనికిమాలిన ప్రభుత్వానికి ఇదే నిదర్శనం అన్నారు. పనిచేసే కూటమి ప్రభు త్వాన్ని, పని చేసే నాయకుడిని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి రామానా యుడు కోరారు. పాలకొల్లు మండలంలోని బల్లిపాడు గ్రామంలో 68.80 లక్షలతో తాగునీటి సరఫరా పథకం పనులకు మరియు గ్రామంలో 5 లక్షలతో ఇంటర్నల్ సిమెంట్ రోడ్లకు, 20 లక్షలతో సోలార్ పోల్స్ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకు స్థాపన

చేశారు. ఈ సందరరేగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చిన్నపాటి బల్లిపాడు గ్రామంలో ఏడాదిన్నర కాలంలో 2.54 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరు గుతున్నాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోను పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మాన్ కోడి విజయ్ భాస్కర్, తులారామలింగేశ్వర్ రావు, నాయకులు ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు, తుల రామలింగేశ్వరరావు, పాములు రజనీ కుమార్, కామి శెట్టి అయ్యప్ప నాయుడు, కలిదిండి రామచంద్ర రాజు, అందె కోటి వీరభద్రం వడ్డే సోమచంద్రశేఖర్, దండు కాసిరాజు, ఆరేపల్లి వెంకటరమేష్, పనమట కళ్యాణ్ కుమార్, ముద్దుకూరి విజయలక్ష్మి, మామిడి రత్నకుమారి, ఆచంట శ్రీనివాస్, పనమటమావుళ్ళు తదితర నాయకులు పాల్గొన్నారు.సర్పంచ్ ఇందిరా దేవి, గోపిరాజు, ఎంపీడీఓ ఉమామహేశ్వరారా వు, తహసీల్దార్ కిషోర్, డిప్యూటీ ఎంపీడీఓ పద్మాజీ రావు, గ్రామ కార్యదర్శి భవాని,వి ఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
గురువారం 25, డిసెంబర్ 2025

# జనసేన యువనేత నాగేంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ



- సోషల్ మీడియాలో పార్టీలకతీతంగా అభిమానాన్ని చాటుకున్న శ్రేణులు.
- అదే రేంజ్‌లో మిత్రులు, అభిమానులు శ్రేయోభిలాషులు.





ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

జనసేన యువనేత, దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) వ్యవస్థాపకులు ఎన్నారై డా: దేగల నాగేంద్ర పుట్టినరోజు పరిష్కరించుకుని పలు ప్రచార మాధ్యమాల్లో శుభాకాంక్షలు ఓ రేంజ్ లో వెల్లువెత్తాయి. ఈ మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణు సత్యనారాయణ తనయుడు ఎన్నారై దేగల నాగేంద్ర పుట్టినరోజు పరిష్కరించుకుని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నలుమూల నుండి నాగేంద్రకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో తనకంటూ ముద్ర వేసుకుంటున్న నాగేంద్ర ఆపదవస్తే నేనున్నానంటూ ఆయన ప్రత్యక్షంగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రజాసేవకునిగా గుర్తించి ఆయనకు పార్టీలకతీతంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఆయన మిత్రులు, జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దుబాయ్ లో కూడా ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు సహసర మిత్రులు నాగేంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలాఉండగా నాగేంద్ర ప్రతి సంవత్సరం అభిమానులు ,శ్రేయోభిలాషులు, మిత్రులతో కలిసి పుట్టినరోజు వేడుకలు చేసుకునే సాంప్రదాయం ప్రస్తుత అనివార్యం కారణాలవల్ల జరుపుకోకపోవడం వల్ల ఆ క్యాడర్‌కి కొంత నిరుచ్ఛాత్సాహం కలిగినప్పటికీ బుధవారం మాత్రం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియటం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

# త్రాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా... జలజీవన్ మిషన్

**కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.**

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



కోనసీమ జిల్లా వాసుల త్రాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత త్రాగునీటిని నీటి సరఫరా చేసే కార్యక్ర మంలో భాగంగా కోనసీమ జిల్లాకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా రూ 1,650 కోట్లతో ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాకు బొబ్బర్లంక నుండి పైప్లైన్ల ద్వారా సురక్షిత త్రాగునీటిని చిట్ట చివరి స్థాయి వరకు సరఫరా చేసేందుకై పైప్లైన్ ఏర్పాటు కై సంబంధిత ఇంజనీర్లు అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకే తల మానికమైన ఈ ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్టు నిర్వహణకు అధికారులు పూర్తి సమన్వ యం వహించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడానికి కార్యాచరణ సిద్ధమైందన్నారు. మెగా ఇంజనీరింగ్ వారు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మిస్తున్నారన్నారు. మెగా ఇంజనీరింగ్ వారు రూపొందించిన పైప్లైన్ ఏర్పాటు పవర్ పాయింట్ ప్రజెంటే షన్ను ముందుగా జిల్లా కలెక్టర్ తిలకించారు. రహదారులు భవనాలు విభాగం వారు ఏర్పాట్లు రోడ్లు వెంబడి వేస్తున్న పైప్ లైన్ కు సంబంధించి రోడ్ల క్రాసింగ్ తాలూకు నష్టాలను అంచనా వేసి నివేదిక సమర్పించాలన్నారు.శాఖ జల వనరులు శాఖ వారు కాలువలు వెంబడి పైప్ లైన్ ఏర్పాట్లులో నష్టాలను గణించాలన్నారు ఏపీఈపీ డీసీఎల్ వారు పైప్లైన్ ఏర్పా టు సంబంధించి విద్యుత్ స్తంభాలను మార్పు చేయా లన్నారు. సాధ్యమైనంత వరకు కాలువలు రోడ్లు వెంబడి ఉన్న ప్రభుత్వ స్థలాలలో పైప్ లైన్ ఏర్పా ట్లు చేపట్టా లన్నారు కాలువలు రోడ్లు మరమ్మత్తు పనులలో జియో టెక్స్టైల్ ఉప యోగించి రోడ్లు కాలువ ఏటి గట్ల మన్నికను సాధారణం కన్నా 5 సంవ త్సరాలు పాటు పెంచాలన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన నీటిని స్థిరంగా అందించ డమే ప్రధాన ఉద్దేశమన్నారు. స్థానికంగా కాలువల ద్వారా సేకరించి శుద్ధిచేసి త్రాగునీటిని సరఫరా చేస్తున్నప్పటికీ అంత శ్రేయస్కారంగా లేకపోవడంతో నేరుగా గోదావరి నీటిని శుద్ధి చేసి పైప్ లైన్ ద్వారా సరఫరా చేయ దానికి ప్రభుత్వం సంకల్పిం చిందన్నారుబీ ఈ ప్రాజెక్టు నీటి నాణ్యతను మెరుగు పరిచి కోనసీమ ప్రజానీకంఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేందుకు దోహదపడ నున్నదన్నారు జిల్లా వ్యాప్తంగా గ్రామా లకు, సముదాయాలకి మేజర్, సబ్ పైప్ లైన్ ద్వారా సరఫరా చేస్తారన్నారు. ముఖ్యంగా గ్రామీణ త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి శ్రీకర్, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, జల వనరుల శాఖ ఎస్సీ పి గోపీనాథ్ డ్రైనేజీ విభాగం ఈజీ ఎంవివి కిషోర్, పంచా యతీరాజ్ ఎస్సీ పులి రామకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి: ఎస్ సి బి రాము, ఆర్డ బ్ల్యుఎస్ డీ ఈ పద్మనాభం, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## 27న చలో అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయండి.

**సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపు. కాకినాడ జిల్లా సాధన కరపత్రం ఆవిష్కరణ.**



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం,

రామచంద్రపురం స్థానిక బస్టాండ్ వద్ద రామచంద్రపురం నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా సాధన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బి. సిద్దూ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం పాల్గొన్నారు.ఈమేరకు బుధవారం వీరు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలోనే కొనసాగిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత ఈ డిమాండ్‌ను పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు.ప్రజల సౌలభ్యం, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని, అలాగే రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌ను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 27న “చలో అమలాపురం – కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఆలీ, సత్యనారాయణ, అప్పారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బొబ్బర్లంక-వద్దిపర్రు రహదారి మరమ్మతులకు రూ.70 లక్షలు మంజూరు

- రహదారి విస్తరణకు రూ.35 కోట్లతో ప్రతిపాదనలు.
- మెర్లపాలెం-లొల్ల నూతన రహదారికి రూ.3 కోట్లు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం – మండలంలోని బొబ్బర్లంక నుంచి వద్దిపర్రు వరకు రహదారి విస్తరణ పనుల కోసం రూ.35 కోట్లతో ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వ అనుమతులు రావాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇదే మార్గంలో ప్రస్తుత రహదారి మరమ్మతుల నిమిత్తం ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.70 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో త్వరలోనే మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే మెర్లపాలెం నుంచి లొల్ల వరకు నూతన రహదారి నిర్మాణానికి రూ.3 కోట్లు ఆర్ అండ్ బి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సంబంధిత పనులకు త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ అభివృద్ధి పనులతో ఆత్రేయపురం మండలంలోని గ్రామాలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

### వెల్ల ద్రాక్షారామం పిహెచ్సు

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి దుర్గారావు

ప్రజాభూమి ప్రతినిధి -రామచంద్రపురం



వెల్ల, ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఈసందర్భంగా ఆయా చోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రికార్డులు పరిశీలించినారు. పీహెచ్సీలలో నార్మల్ డెలివరీలు ఎక్కువ జరగాలని ఈసందర్భంగా ఆయన సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీలకు అభ లింకు చేయాలని తెలిపారు. 24 గంటలు ప్రసూతి సేవలు అందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీలు ఎక్కువ జరిగేటట్టు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పేషెంట్‌ను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో నమోదు చేయాలని, వారి పరీక్షించుకున్న వివరములు అన్ని నమోదు చేయడం వలన వారి డేటా భద్రపరచబడుతుందని తెలిపారు. ఎన్సిడిసిడి డోర్ టు డోర్ సర్వేలో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి తదుపరి వైద్యం నిమిత్తం జిజిహెచ్ కాకినాడకి తరలించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధిని మొదటి స్థాయిలో గుర్తిస్తే చికిత్స అందించడం ద్వారా మరణ రేటును తగ్గించవచ్చునని తెలిపారు. శిశువులకు అందించే వ్యాక్సిన్ అన్ని డోసులను యు విన్ పోర్టల్ లో నమోదు చేయవలెనని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సర్వీసులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రత్న సుధా , డాక్టర్ వి స్వాతి భవాని , డాక్టర్ వి లక్ష్మీ ప్రసన్న , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సిహెచ్ఓ వీర వేణి, సూపర్వైజర్లు జి రత్నం, పి జానకమ్మ, డి వైకుంఠ రావు, కే శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### యుటిఎఫ్ జిల్లా కార్యవర్గంలో

# తాళ్లపూడి మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి





తాళ్ళపూడి మండలం బల్లిపాడు గ్రామంలో జరిగిన యూటీయఫ్ తూర్పు గోదావరి జిల్లా నూతన కౌన్సిల్ సమావేశంలో తాళ్లపూడి హైస్కూల్ కి చెందిన ఉపాధ్యాయుడు డి.మనోజ్ కుమార్ జిల్లా కార్యదర్శి గాను, సూరయ్యపేట పాఠశాలలో పని చేస్తున్న రవి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ యూటీయఫ్ నియమ నిబంధనలకు కట్టుబడి, విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీరిని యూటీయఫ్ తాళ్ళపూడి మండల అధ్యక్షుడు బి.శంకర్, ప్రధాన కార్యదర్శి టి. క్రాంతికుమార్, ట్రెజరర్ టి.వెంకటరమణ, ఉపాధ్యక్షుడు జె. లక్ష్మీపతి కుటుంబ సంక్షేమ కార్యదర్శి డి.రాము మరియు బి.విజయబాబు, సి హెచ్. శ్రీనివాస్,కె. కృష్ణవేణి, ఎమ్.రాజకుమారి,కె. ప్రసన్న కుమార్, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం – కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నూతన చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ముదునూరి వెంకటరాజును, ధర్మకర్త సభ్యులుగా నియమితులైన శిష్టా సూర్య కుటుంబరావును బీజేపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. బీజేపీ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి శెట్టిపల్లి శివ నాగరాజు దంపతులు, కొత్తపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు గంగ్రోతు వీరగోవిందరావు, విర్నాల రమణబాబు, చేకూరి రమేష్ వర్మ, పార్టీ శ్రేణులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొని దుస్సాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 29న వాడపల్లిలో జరగనున్న ప్రమాణ స్వీకార మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలని వెంకటరాజు, సూర్య కుటుంబరావు ఆహ్వానించారు.

## అందరి వాడు గోపాలకృష్ణకు ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

అందరి నోట ఒకటే మాట, గోపాలకృష్ణ లాటి పాత్రికేయులు కనబడరని, అందర్నీ చిరునవ్వుతో పలకరించుతూ తన వృత్తి చేసుకునే వ్యక్తిత్వం గల గోపాలకృష్ణ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. తాళ్లపూడి మండలంలో సీనియర్ విలేకరిగా గుర్తింపు పొంది ఇటీవల ఆకస్మిక మృతి చెందిన నందూరి గోపాలకృష్ణ కు పలువురు అధికారులు, పాత్రికేయులు నివాళులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి సహకారం తో తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న అధ్యక్షతన గోపాలకృష్ణ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఓ రమాదేవి రిటైర్డ్ ఎం.ఈ.ఓ సి.ఎచ్. ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ అద్వర్యంలో ఘనంగా మెగా క్రిస్టమస్



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రజలంతా దైవం పట్ల విశ్వాసం తో భక్తి భావం తో మెలగాలని పాస్టర్లు మైకేల్ బ్రౌన్ పేర్కొన్నారు. ఏటా మాదిరిగానే తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఆదర్శ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ క్రిస్మస్ వేడుకల్లో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సిద్దా దుర్గరావు, మద్దిపాటి ప్రకాశం రామారావు పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు కోడె శంకరం బోడపాటి గంగరాజు కొప్పాక జవహర్ నామన బుర్రయ్య బూత్ ఇన్చార్జి ముప్పిడి రాజేష్ తిగిరిపల్లి పండు మరియు ఆదర్శ యూత్ సబ్యులు పాస్టర్లు మైకేల్ బ్రౌన్ బాలరాజు భాస్కర్ పాల్గొన్నారు. వృద్ధులకు చీరలు సండేస్కూల్ పిల్లలకు గిఫ్ట్స్ ఇవ్వడం అందచేశారు.

## శ్రీ విజేతలో క్రిస్మస్ సందడి.



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

లోక రక్షకునిగా అవతరించి సర్వలోక ప్రజల పాప పరిహార్ధం సిలువ త్యాగం చేసిన ఏసు క్రీస్తు బోధనలు ఆచరనీయం అని శ్రీ విజేత స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ తెలిపారు. బుధవారం స్కూల్ లో సెమీ క్రిస్మస్ నిర్వహించారు. క్రిస్మస్ కేక్ ని కట్ చేసి విద్యార్థులకు అందచేశారు. స్కూల్ విద్యార్థులు రంగురంగుల బెలూన్ లు, స్టార్స్, క్రిస్మస్ ట్రీ తో స్కూల్ ఆవరణను అలకరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు వర్ధన్ రాజు క్రిస్మస్ సందేశాన్ని విద్యార్థులకు అందించారు. పిల్లలు క్రిస్మస్ పాటలు, బైబిల్ వాక్యాలు చదివి వినిపించారు. క్రిస్మస్ తాత గా విద్యార్థి వర్షిత్ అలరించాడు. టీచర్ సలోమి ప్రత్యేక క్రిస్మస్ గీతాన్ని ఆలపించింది. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ కె కరుణ, చంద్రిక, ఉపాధ్యాయులు వెంకట్, ఆలీ, సాయి, కిరణ్మయి, చంద్రమాలిక పాల్గొన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు



ప్రజాభూమి, పుట్లూరు.

భారత కమ్యూనిస్ట్ పార్టీనిసిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన సింగనమల నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిజరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కామ్రేడ్ జె రాజా రెడ్డి , నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి గారు హాజరైనారుని ఈ కార్యవర్గ సమావేశానికి విటి. రామాంజనేయులు అధ్యక్షత వహించడం జరిగినదిని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ కామ్రేడ్ జె. రాజారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ నెల 26వ తేదీ శుక్రవారం నాడు జరుగుతున్న శత జయంతి ఉత్సవాలలో భాగంగానిఅనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలోనూ మరియు సిపిఐ పార్టీ శాఖలు ఉన్న అన్ని గ్రామాలలోనూ పార్టీకి సంబంధించిన కాలనీలలో జెండాలు ఎగరేస్తూ పెద్ద ఎత్తున పండగ లాగా వేడుకలు చేస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని తీర్మానించడం జరిగినది. అలాగే సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ ని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరుగు జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జి జె రాజా రెడ్డి టి నారాయణస్వామి మండల కార్యదర్శి బండి రామకృష్ణ ఉదయం 11 గంటలకు హాజరవుతారునిని అదేవిధంగా మండలంలోని దండువారి పల్లి గ్రామంలో సాయంత్రం 5 గంటలకు జరుగుతున్నటువంటి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి మండల కార్యదర్శి బండి రామకృష్ణ రాజకుల్లాయప్ప శాఖ కార్యదర్శి భాస్కర్ హాజరవుతారు, అదేవిధంగా నిఘవేంద్ర కాలనీలో జరిగే చిన్నప్ప యాదవ్ మరియు బి రామాంజనేయులు ఆనంద్ పాల్గొంటారు,నిని అదేవిదంగా మండలంలోని వీరభద్ర కాలనీలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జె.రాజారెడ్డి బండి రామకృష్ణ బి రామాంజనేయులునిఅదేవిధంగాని ఏ బి జయవర్ధన్ కాలనీలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బండి రామకృనిమ్మరి స్వామి ఆనంద్, పెద్ద తిరుపతయ్య, హాజరవుతారు అదేవిధంగా మండలంలోని విరుపాక్షిఎస్ నగర్లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మర్రి స్వామి కర్ణ,నిహాజరవుతారు. అదేవిధంగాని సరళ దేవి నగర్లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జె. రాజారెడ్డి టి.నారాయణస్వామి, బండి రామకృని మరి స్వామి, బి రామాంజనేయులు,నిఆనంద్, హరికృష్ణ సద్దాం, హాజరవుతారునిని అదేవిధంగాని కెవీఎస్ నగర్ లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జి రాజారెడ్డి టీ నారాయణ స్వామి, బండి రామకృష్ణ శ్రీనివాస్ రావు, వెంకట రాముడు, హాజరవుతారు అదేవిధంగా శర్మాస్ నగర్ లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హరికృష్ణ, ఎం రాము,మల్లెల శ్రీనివాసులు, కే రామాంజనేయులు నిహాజరవుతారుని అదేవిధంగా గిరి ప్రసాద్ నగర్




జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి చిన్న తిరుపతయ్య,మహిళా సమైక్య నాయకురాలు లక్ష్మీదేవి, వార్డ్ మెంబర్ వెంకటలక్ష్మి, ఆనంద్ అనంతసాగర్ కాలనీలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అదేవిధంగా నార్పల మండలంలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వీటి రామాంజనేయులు గంగాధర్ హాజరవుతారు అదేవిధంగా సింగనమల మండలంలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డి.చిన్నప్ప యాదవ్ మధు యాదవ్ హాజరవుతారుని అదేవిధంగానిపుట్లూరు మండలం జరిగే జరిగే జెండా ఆవిష్కరని డి పెద్దయ్య పాల్గొని ఈ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు డి చిన్నప్ప యాదవ్, మరి స్వామి, కే ఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, చేతివృత్తుల సంఘం జిల్లా కార్యదర్శి హరికృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాము సింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ,గంగాధర్, పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య, మహిళా సమైక్య నాయకురాలు లక్ష్మీదేవి సిపిఐ నియోజకవర్గ సమితి సభ్యులు పెద్ద తిరుపతయ్య, మల్లెల శ్రీనివాసులు, చిన్న తిరుపతయ్య, శ్రీనివాసరావు, చేనేత మధుని తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ ఉషోదయ పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను బుధవారం నిర్వహించారు. విద్యార్థులు శాంటా క్లాజ్ డ్రస్సు లతో, తెల్లని రంగు దుస్తులు ధరించి చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ చాంద్ భాషా మాట్లాడుతూ.. చిన్నారులుతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను తెలియచేశారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలతో నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెడమాస్టర్ పి.నాగభూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాయితీ అధికారికి వెండి పతకం

**జీడీపీ కమాండేషన్ డిస్క్ లో సిల్వర్ మెడల్ సాధించిన సీఐ క్రాంతి కుమార్**



( ప్రజా భూమి, అనంతపురం బ్యూరో )

వివాద రహితుడు, ప్రజ్ఞాశాలి, నిజాయితీ పేరుగాంచిన అనంతపురం ఎస్ బీ సీఐ క్రాంతి కుమార్ ను వెండి పతకం వరించిది. పోలీసు శాఖ అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిని ఎస్సై నుంచి సీఐ దాకా వివిధ హోదాల్లో దాదాపు 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆ సిఐ క్రాంతి కుమార్ కు వివాదారహితు డిగా పేరుంది. ప్రస్తుతం అనంతపురం ఎస్ బి సీఐగా పనిచేస్తున్న క్రాంతి కుమార్ నిజాయితీగా విధులు నిర్వహిస్తూ పరిష్కారం కాని అనేక కేసులను పరిష్కరించారు. ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ వస్తున్నారు.నిజిల్లా ఎస్పీ జగదీష్ సూచనలను అనుసరిస్తూ తన పరిధిలో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేస్తూ... శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో క్రాంతి కుమార్ కు గత ఏడాది కంచు పతకం లభించింది . ఈ ఏడాది ఏకంగా సిల్వర్ మెడల్ దక్కించుకోవడంతో అనంతపురం పోలీస్ శాఖ ఉబ్బితబ్బి అవుతోంది. పలువు పోలీస్ అధికారులు స్పెషల్ బ్రాంచి సీఐ క్రాంతి కుమార్ ను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

## ఎంఈఓ గంగప్పకు పి.డి.ఎస్.యూ. ఘనసన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్నేషనల్ పిఎస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హిందూపురం మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగప్పకు డాక్టరేట్ ఇన్ తెలుగు లెక్చరల్ ఆక్టివిటిస్ అవార్డు ప్రదానం చేసిన సందర్భంగా బుధవారం పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, మండల విద్యాశాఖ అధికారిగా ఓవైపు విద్యాభివృద్ధికి కృషి చేస్తూ మరోవైపు పెరుగు సాహిత్యంపై ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిన రంగప్పకు డాక్టరేట్ రావడం ఎంతో అభినందనీయం అన్నారు. విద్యాశాఖలో కూడా మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం గంగప్పను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి కృషి చేయాలి

**విధుల్లోకి చేరిన అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉపాధ్యాయులు కొరతగా ఉన్న పాఠశాలల్లో అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియామకానికి ఇటీవల విద్యాశాఖ ఇంటర్వ్యూలను నిర్వ హించింది. ఈ మేరకు హిందూ పురం మండలానికి 14 మంది నియమితులు కాగా ఈ మేరకు బుధవారం ఆయా అభ్యర్థులు విధుల్లోకి చేరారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి విడుదలైన నియామక ఉత్తర్వుల మేరకు అభ్యర్థులు మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మి లకు జాయినింగ్ రిపోర్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవోలు డాక్టర్ గంగప్ప, ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ, అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లు మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యా బోధన చేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కేటాయించిన పాఠశాలల్లో ఆయా అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లు పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ వ్యాప్తంగా నీటి సరఫరాలో రెండు రోజులపాటు అంతరాయం ఏర్పడినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఈ విషయంపై ఆయన బుధవారం మాట్లాడుతూ, గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హిందూపురం పట్టణానికి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా జరుగుతోందని, జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కియా పరిశ్రమ వద్ద పైప్ లైన్ మరమ్మతులు ఏర్పడడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. దీంతో గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, పట్టణ ప్రజలు ఉన్న నీటిని పొదుపుగా వాడుకుని పురపాలక సంఘ అధికారులకు సహకరించాలని కోరారు.

# పరిటాల ఇంట్లో విషాదం నిని- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చెల్లెలు భర్త హఠాత్ మరణం

- పరిటాల, ధర్మవరపు, గుంటూరు కుటుంబాలలో నెలకొన్న విషాదం
- అమెరికాలో గుండెపోటుతో మృతి చెందిన పరిటాల సునీత చెల్లెలు భర్త రామాంజనేయులు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

( ప్రజా భూమి, అనంతపురం బ్యూరో )

అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చెల్లెలు భర్త గుంటూరు రామాంజనేయులు గుండె పోటుతో మరణించారు. ఈ విషాద సంఘటన బుధవారం నాడు అమెరికాలో చోటు చేసుకున్నట్లు పరిటాల కుటుంబ సభ్యులు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు బుధవారం తెల్లవారుజామున అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారికి ఇద్దరు కుమారులు. కాగా ఉద్యోగరీత్యా ఆయన పెద్ద కుమారుడు మంజునాథ్, కోడలు అమెరికాలో నివసిస్తున్నారు. రెండవ కుమారుడు పవన్ కళ్యాణ్ లండన్లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డారు. పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయం లో.. ఈ విషాద సంఘటన చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున రామాంజనేయులు హఠాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వైద్య సేవలు అందించినప్పటికీ ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ సమాచారం అందగానే ఎమ్మెల్యే పరిటాల సునీత, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు రామాంజనేయులు మరణం పట్ల ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన తమ కుటుంబాల్లో విషాదం నింపిందన్నారు.

# 27న హిందూపురంలో వందే భారత్ రైలు ప్రారంభం

**హాజరుకానున్న రైల్వే మంత్రి సోమన్న - హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో భాగంగా హిందూపురం నుండి కాచిగూడ కు వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి తెలిపారు. ఈ నెల 27వ తేదీన కేంద్ర రైల్వే మంత్రి సోమన్న సమక్షంలో సంబంధిత రైలును ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా బుధవారం అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎంపీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. స్థానిక రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి రైల్వే అధికారులతో ఎంపీ అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రయాణికులకు తాగునీటి సమస్య ఇబ్బందిగా ఉందని తెలపడంతో వెంటనే స్పందించిన ఎంపీ పార్థసారథి ఎంపీ నిధుల ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా అడిగిన వెంటనే వందే భారత్ రైలు ఆగడానికి సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ కేంద్రమైన హిందూపురాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాంచజన్యలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతాక్లాజ్ అందరికి బహుమతులను అందించారు. విద్యార్థులు క్రిస్మస్ ప్రత్యేక వేషధారణ, నృత్యములు, ఆటలు, పాటలు పాఠశాల బెలూన్ ల అలంకరణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను మండల



విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్నలక్ష్మిలు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ మానవాళికి శాంతి సందేశమే యేసు క్రీస్తు ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలందరూ సోదర భావనతో కలిసి మెలిసి ప్రేమ పూర్వకముగా జీవనము కొనసాగించడమే నిజమైన క్రిస్మస్ పండుగ అన్నారు. ధనికులు పేదలపై సానుభూతి చూపించి వారికి చేయూత నిచ్చినప్పుడే యేసు బోధనలకు నిజమైన అర్థం. దేవుని దృష్టిలో అందరూ సమానమన్నారు. పాఠశాల అంటే లౌకిక రాజ్య సిద్ధాంతాలకు ఆదర్శమని, పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలే దీనికి నిదర్శనమన్నారు. మహాత్మా గాంధీ, అబ్రహం లింకన్, మార్టిన్ లూథర్ కింగ్ ఎందరో మహానుభావులు ప్రపంచానికి శాంతి అందించారని. వీరందరినీ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ కలిసిమెలిసి ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి డి. ఎస్. నందకుమార్, హెచ్ఎం గాయిత్రి, ఏ. ఓ. భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దయగల హృదయమే దైవ మందిరం

**లయోలా కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పేద వర్గాల పట్ల దయతో వ్యవహరించి మానవతా దృక్పథంతో వ్యవహరించడమే దేవునికి నిజమైన సేవ చేసినట్లని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పేర్కొన్నారు. నిహిందూపురం పట్టణంలో లయోలా కళాశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ, దీనిలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, క్యారోల్స్, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, క్రిస్మస్ చెట్లు అలంకరించడం అన్నారు. ఇది లోకానికి రక్షణ, ఆశ, ప్రేమ సందేశాన్ని తెస్తుందని విశ్వసిస్తారని, ఇది క్రైస్తవులకే కాక, చాలామంది ఇతర ప్రజలకు కూడా ముఖ్యమైన వేడుకని తెలియజేశారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో పేదలకు సహకరిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో లయోలా కళాశాల ఫాదర్ ఆంటోని, సీమోని, రవి, నవీన్, రూరల్ మండల కన్వీనర్ రాము, ఉమామహేశ్వర రెడ్డి, నారాయణ, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 26న వికసిత భారత్ పై గ్రామసభలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, అజీత్ మిషన్ (గ్రామీణ్) చట్టం 2025 అమల్లో భాగంగా అమలులో భాగంగా ఈనెల 26వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ తెలిపారు. నూతన పథకం అమలుపై గ్రామస్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో గ్రామ సభలు ఆయా పంచాయతీల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ గ్రామసభలో వికసిత్ భారత్ చట్టం ముఖ్య లక్ష్యాలు, గ్రామీణ కుటుంబాలకు కల్పించే ఉపాధి హామీ, జీవనోపాధి అభివృద్ధి, గ్రామ మౌలిక సదుపాయాల నిర్మాణం, నీటి సంరక్షణ, ఉపాధి పనుల ప్రణాళిక తయారీ విధానం తదితర అంశాలపై వివరంగా చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామసభలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, గ్రామ ఉపాధి హామీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు హాజరు కావాలన్నారు. వికసిత్ భారత్ చట్టం ద్వారా గ్రామ అభివృద్ధి వేగవంతం అవుతుందని, గ్రామస్థులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆమె తెలిపారు. గ్రామసభలో ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## టిడిపి మండల అధ్యక్షులు యనమల మదనమోహన్



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

లక్కిరెడ్డిపల్లి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నూతన బాధితులు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ కృష్ణమరాజు నాయక్ ను టిడిపి మండల అధ్యక్షులు మదనమోహన్ కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ కృష్ణంరాజు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ కృష్ణంరాజు నాయక్ను కోరారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్ తో పాటు క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం, మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి, సర్పంచులు లక్ష్మీనారాయణ, కేశవయ్య, రంగసుబ్బయ్య,టిడిపి నాయకులు సిద్దక వెంకట్రామిరెడ్డి, యాగంటి సుధీర్, కావలి ఆంజనేయులు, సోడి వెంకటేశ్వర్లు, టీచర్ రామచంద్ర,తెలుగు యువత ధర్మారెడ్డి, బాలే పెద్దరెడ్డి యాదవ్, రామాంజనేయులు, నాగమల్లె నాయుడు, బీడగాని రమణ, గంగయ్య, మురికినాటి రమణ, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, ఆదిమూలం గంగయ్య, వట్టికాళ్ళ రమణ, ఆనంద్, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర, వివేకానంద రెడ్డి, కావలి రమణ, కొలిమి రవిశంకర్, ఎర్రగుడి రాజా, పీరయ్య, మక్బుద్, డీలర్ అన్వర్ భాష, సుబ్బయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, కృష్ణయ్య, వేణు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు - కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు విద్యార్థుల మధ్య ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సాంటా క్లాజ్ వేషధారణ, ఏంజెల్స్ వేషధారణలో పాల్గొని క్రిస్మస్ క్యారోల్స్ పాడుతూ, ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ గురించి వివరిస్తూ ప్రేమ, శాంతి, సహనము, సేవాభావం వంటి క్రిస్మస్ విలువలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు బి.చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు మాట్లాడుతూ పండుగలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

## సుస్థిర పాలనలో అటల్ బిహారీ వాజ్ పేయి పాత్ర విశేషం

### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేం



ప్రజాభూమి, వేంపల్లె

దేశానికి సుస్థిర పాలన అందించడంలో భారతరత్న, మాజీప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి పాత్ర విశేషమైందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర కొనియాడారు. బుధవారం కళాశాల నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సుస్థిర పాలనలో వాజ్పేయి పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రీకృత విధి విధానాలు, ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, దౌత్య సంబంధాల మెరుగుదల, అవినీతి రహిత పాలనలో దేశ పరివర్తనకీ దోహద పడ్డాయన్నారు. నెహ్రూ యువ కేంద్రం సూపర్వైజర్ సుబ్బయ్య మాట్లాడుతూ దేశ సుపరిపాలన అందించడంలో భారతరత్న పొందిన విశిష్టమైన వ్యక్తి వాజ్పేయి ని గుర్తించు కోవాలన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వారని కొనియాడారు. అలాగే విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ సంబరాలు



ప్రజా భూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

మండల కేంద్రంలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ నందు బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్కిరెడ్డిపల్లి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి రెవరెండ్ ఫాదర్ ఎల్. విజయ్ మోహన్ రెడ్డి క్రిస్మస్ కేకును కట్ చేసి చిన్నారులతో కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం వల్ల లోకానికి వెలుగు వచ్చిందని అన్నారు. క్రీస్తు జననం, మానవాళికి ఆయన అందించిన సందేశంతో పాటుగా, శాంతి, ప్రేమ, ఆదరణలపై యేసు ప్రభువు ప్రపంచానికి చాటిచెప్పిన అంశాలను విద్యార్థులకు ఆయన వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శాంటా క్లాజ్ డ్రస్సులతో, తెల్లని రంగు దుస్తులు ధరించి చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రదర్శించిన క్రిస్మస్ నృత్యాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన అన్నమయ్య జిల్లా విద్యార్థులు

**అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం మరియు ఏపీసి అనురా**

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

అన్నమయ్య జిల్లా విద్యార్థులు హర్షప్రియ మరియు వినయ్ లు రూపొందించిన ప్రాజెక్ట్ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు ఎంపిక అయినట్లు జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈనెల 23,24 తేదీలలో రెండు రోజులపాటు విజయవాడలోని మురళి రిసార్ట్ నందు రాష్ట్రస్థాయి సైన్స్ పెయిర్ నిర్వహించారన్నారు. అన్ని జిల్లాల నుండి 286 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ప్రదర్శించారన్నారు. సుండుపల్లి మండలం తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హర్ష ప్రియ, వినయ్ లు రూపొందించిన త్రీడీ ఆకారాలను అవగాహన చేసుకుని వినియోగించడం అను ప్రాజెక్టు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు ఎంపికైందని ఆయన తెలిపారు. వీరు జనవరిలో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటారన్నారు. వీరికి ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ వెంకట కృష్ణారెడ్డి మెమెంటో, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.గణిత ఉపాధ్యాయుడు పద్మరాజు అశోక్ రాజు వీరికి గైడ్ టీచర్ గా వ్యవహరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే సుబ్రమణ్యం,సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనురాధ, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవులూరి చంద్రశేఖర్ విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను అభినందించారు.




## స్నేహిత అమృత హస్తం భవనానికి విరాళం

### - అధ్యక్షుడు రాజుకు నగదు అందజేత



ప్రజాభూమి, వేంపల్లె

స్నేహిత అమృత హస్తం సేవా సమితి నూతన భవన నిర్మాణానికి దాతలు విరాళం అందజేసినట్లు ఆ సమితి అధ్యక్షుడు రాజు వెల్లడించారు. బుధవారం స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి రూ.10 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ నగదు మొత్తాన్ని ఆ సేవా సమితి అధ్యక్షునికీ అందించారు. భవన నిర్మాణానికి దాతల విరాళం ఎనలేనిదని, వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డా.కోలా ప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

నేడు జరుపుకునే క్రిస్మస్ పండగను పురస్కరించు కొని ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా సుఖసం తోషాలతో జరుపుకోవాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్క రికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా జరుపుకుంటారని క్రైస్తమంటే కులం కాదని, మతం కాదని మోనికి మార్గమన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలు, జిల్లా ప్రజలు, నియోజకవర్గాల ప్రజలు సుఖసంతో షాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. చీకటి ఆవరించిన లోకానికి వెలుగును పంచేందుకు ఏసుప్రభు పుట్టాడన్నారు. ప్రేమే మార్గంగా, క్షమే విజయంగా మారిన రోజే క్రిస్మస్ అన్నారు. వాటిలో దయను చూసిన దేవుడే ఏసుక్రీస్తు అన్నారు.

## సౌత్ జోన్ ఫెస్టివల్ లో 5వ స్థానం - విధ్యార్థులను అభినందించిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



ప్రజాభూమి, వేంపల్లె

సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్ లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు 5వ స్థానాన్ని దక్కించుకున్నారు. చెన్నై యందు హిందూస్థాన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్ లో దాదాపు 35 యూనివర్సిటిలు పాల్గొన్నాయి. దీంట్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఇండియన్ గ్రూప్ సాంగ్ 5వ స్థానం కైవసం చేసుకున్నారు. వీరి పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సొంతం చేసుకుని యూనివర్సిటీకీ పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ హెచ్ఓడి మోహిద్దీన్ ఖాన్, అధ్యాపకులు నాగేష్, లక్ష్మి పాల్గొన్నారు.

## జగనన్న పాలన బెస్ట్... కూటమిపాలన వేస్ట్

**-టిడిపి నుండి వైకాపాలోకి 20 కుటుంబాలు చేరిక**

**-పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన వైఎస్ మనోహర్ రెడ్డి**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బేతేలు చర్చి సమీపం లో ఉన్న టిడిపి నాయకులు బుధవారం కౌన్సిలర్ శ్యామల దేవి, కౌన్సిలర్ కోడి రమణ, చిన్న ల ఆధ్వర్యం లో టిడిపి పార్టీని వీడి వైకాపా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికిహజీరా, ఆయేషా,అనిప, ఇబ్రహీం, యూసుఫ్, మహమ్మద్, రఫీ, బావ పక్రుద్దీన్, కాజా, హమీద, మాబ్జాన్, కైరున్, మాబ్జాన్, ఆదం, ఇమ్రాన్ భాష, నూర్ మహ్మద్, మున్ని,కౌసర్, బాబావల్లి, మున్ని, చాంద్ భాషా, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లా డుతూ గత ప్రభుత్వంలో అన్ని పథకాలు ఇంటి వద్దకు వచ్చి అందించే వారిని, ఈ ప్రభుత్వంలో ఒక పథకం కూడా అందలేదని వారన్నారు. గత ప్రభు త్వంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమానికి పెద్ద పీఠవే శారన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగింది శూన్యమన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు కూటమి ప్రభుత్వా న్ని వీడి వైకాపాలో చేరడం జరిగిందన్నారు. కూలి పని చేసుకునే వారికి పనులు లేక కూటమి ప్రభు త్వంలో అల్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 15 రోజులు ఇంటి వద్దకు వచ్చి రేషన్ బండ్లు రేషన్ ఇచ్చేవని, ఈ కూటమి ప్రభుత్వంలో రెండు రోజుల కే రేషన్ బియ్యం అయిపోయాయని డీలర్లు చెప్తున్నారన్నారు. ఈ విధంగా పంచితే పేద ప్రజలు ఏ విధంగా బతుకుతారని వారన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయి అన్నారు. కూటమి ప్రభుత్వంలో రౌడీయిజం రాజ్యమేలుతుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్ద దించేందుకు రాష్ట్ర ప్రజలు వేచి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, వైకాపా నాయకులు వీరారెడ్డి, చలపతి, నరసారెడ్డి, కనక,తదితరులు పాల్గొన్నారు

## తాగు నీటి పైపులైన్ పగిలిపోవడంతో నీరు వృధా

**- జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి**



ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతి నగర్ లో గత పది రోజులుగా తాగునీటి పైపులైను పగిలిపోవడంతో ఆ గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గత పది రోజులుగా పంచాయతీ అధికారులకు, ఆ గ్రామ సర్పంచ్ కు తెలియజేసినా ఎవరూ కూడ పట్టించుకోవడం లేదని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి అక్కడ పైపులైను లీకేజీలను వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి సూచించారు.

## డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

డాక్టర్ ప్రసాద్ 18 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అయ్యప్ప స్వాములకు బిక్ష ని ఏర్పాటు చేసారు. ఈ సందరరేగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతు భక్తి శ్రద్దలతో అయ్యప్ప దీక్ష తీసుకోవటం చాలా గొప్ప విషయం అని అన్నారు. అక్కడ వున్న 60 మంది అయ్యప్ప స్వాములకు భోజనం ఏర్పాటుచేసి వారికి స్వయంగా వడ్డించారు. ఆయప్ప స్వామి ఆశీస్సులు ప్రజల అందరి పైన ఉండాలిని, బాగా పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండి వెంకట సుబ్బయ్య, మద్దులేటి, ధర్మేంద్ర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## వైయస్ విజయమ్మ కి. వైఎస్ భారతమ్మకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పులివెందల. .ఇడుపులపాయి ప్రేయర్ హాల్లో. బుధవారం క్రిస్మస్ ప్రార్థనలు. జరిగాయి. ముందుగా వైయస్ విజయమ్మకి. మరియు వైయస్ భారతమ్మకి . క్రిస్మసు. శుభాకాంక్షలను . మాజి ప్రభుత్వ సలహాదారు . పోతిరెడ్డి నాగార్జున రెడ్డి. వారి శ్రీమతి సురేఖ. సోదరి దేశాయి శారదమ్మ. తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి. రాజంపేట ఎమ్మెల్యే. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి. మల్లికార్జున రెడ్డి మరియు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు .బంధువులు. పాల్గనడం జరిగింది . వైయస్ జగన్మోహన్ రెడ్డికి. జ్వరం రావడంతో ఆయన ఈ కార్యక్రమానికి. రాలేకపోవడం జరిగింది అని. ప్రార్థన ముగిసిన తరువాత బంధువులందరూ ఒకరి నొకరు క్రిస్మసు . శుభాకాంక్షలు. తెలుపు కోవడం . జరిగిందని .ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడు తు. వైయస్ రాజారెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పటి నుండి ప్రతి సంవత్సరం. క్రిస్మస్ కు. మాతల్లి. శ్రీమతి.పి కృష్ణమ్మ . నేను. మా కుటుంబ. పాల్గంటున్నామని . ఇప్పుడు కూడా అదే విధంగా. ఆనవాయితీగా మేము పాల్గంటున్నాము అని నాగార్జున రెడ్డి అన్నారు. ఆ తర్వాత. అందరూ.విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయికి ట్రిపుల్ ఐటీ విద్యార్థులు - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



ప్రజాభూమి, వేంపల్లె

వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోటీల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు జాతీయ స్థాయికి అర్హత సాధించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. మంగళవారం వీరిని డైరెక్టర్ అభినందించారు. వికసిత భారత్ 2047 లక్ష్య సాధనతో యువత భాగస్వామ్యం పెంచడం, వీరి నాయకత్వ లక్షణాలను ప్రోత్సాహించడం కోసం వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోటిలు దేశవ్యాప్తంగా నిర్వహించారని, అందులో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ నుంచి 14 మంది విద్యార్థులు పాల్గొని, 10 మంది అర్హత సాధించారన్నారు. ఈ పోటిల్లో రాష్ట్ర వ్యాప్తంగా 45 మంది అర్హత పొందితే, ఆర్కేవ్యాలీ నుండి 10 మంది వరకు అర్హత పొందడం విశేషమన్నారు. ఇది విధ్యార్థులకు, యూనివర్సిటీకీ ఎంతో గర్వకారణమన్నారు. భారత ప్రభుత్వం నిర్వహించే ఒక ప్రతిష్టాత్మక పోటి అని, దేశ నిర్మాణంపై వినూత్న ఆలోచనకీ ఆహ్వానిస్తుందని, విజేతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు, మార్గదర్శకత్వం లభిస్తాయని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెలిబుచ్చారు.

## లక్కిరెడ్డి పల్లె నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్‌ని కలసిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగోళ్ల రెడ్డెయ్య యాదవ్

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



లక్కిరెడ్డిపల్లె నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణంరాజు నాయక్ లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల బొకే అందజేసి టిడిపి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల శాంతి భద్రత గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిహెచ్ కృష్ణమరాజు నాయక్ తో చర్చించారుని ఈ కార్యక్రమం నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, జీఖ టైలర్, , అశోక్, వైస్ వెంకటరమణ, వేడుక శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారునిఫోటో రైట్ అప్ నిసిఐ కలిసిన అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగోళ్ల రెడ్డయ్య

# క్రీస్తు జననం తేజోమయం - క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం

ప్రజాభూమిప్రతినిధి – నగరి

ప్రేమ, దయ, కరుణ మానవాళి మనుగడకు మార్గదర్శకాలు, పాపాలు పేరుకుపోయి దుర్లభం అవుతున్న సమాజంలో మానవాళిని రక్షించే లక్ష్యంతో లోక రక్షకుడు దివి నుంచి భువికి దిగివచ్చాడు. ఆ పుణ్య కారణాన యావత్ ప్రపంచమూ క్రిస్మస్ సంబరాలు జరుపుకుంటారు. ఆ వేడుక రానే వచ్చింది. నగరి నియోజకవర్గంలోని చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంది. గురువారం నాటి క్రిస్మస్ వేడుకలకు చర్చిలు విద్యుత్ ధీపాలంకరణలతో తేజోమయమయ్యాయి.





**స్పిరిట్ ఆఫ్ క్రిస్మస్ :** లోక రక్షకుడైన ఆ క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా జరిగే సంబరాలు అన్నీ ఇన్నీ కావు. క్రైస్తవులు ఈ నెల రోజులుగా హాలిడే సీజన్, సీజన్ ఆఫ్ గివింగ్, సీజన్ ఆఫ్ జాయ్‌గా జరుపుకొంటారు. ఆ మానవతా మూర్తి వాక్కులు ఇచ్చే స్ఫూర్తిని హృదయాల్లో నింపుకుంటారు. దీనిని స్పిరిట్ ఆఫ్ క్రిస్మస్‌గా పిలుస్తారు. ప్రభువు రాకను సూచిస్తూ తమ ఇళ్లలో స్టార్‌లు ఏర్పాటుచేసుకుంటారు. క్రిస్మస్ ట్రీని అలంకరించుకుంటారు. బాల ఏసు పశువుల పాకలో పుట్టిన దశ్యాన్ని ఇళ్లు, చర్చిలలో బొమ్మల రూపంలో అందంగా కూర్చుతారు.

**ముస్తాబైన చర్చీలు :** పట్టణంలోని సెయింట్ మేరీ చర్చి, సీఎస్ఐ తూర్పు ప్రేమాలయం, సీఎస్ఐ పశ్చిమ ప్రేమాలయం, ఎల్ఈఎఫ్ చర్చి, విజయపురంలోని సీఎస్ఐ చర్చి, వేపగుంటలోని నజరేతు లూథరన్ చర్చిలతో పాటు నియోజకవర్గంలోని చర్చిలు కొత్త రంగులతో అందంగా రూపొందించారు. రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. దీపాలంకరణలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మార్కెట్‌లో దుస్తులు, కేకులు, క్రిస్మస్ సామగ్రి కొనుగోలుదారులతో సందడి కనిపించింది.

**ప్రత్యేక ఆరాధన :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని చర్చిల్లో గురువారం వేకువజాము నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ఆరాధన నిర్వహిస్తారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశం అందించడానికి ప్రత్యేక అతిథులను ఆహ్వానిస్తారు. ప్రత్యేకంగా క్రిస్మస్ గీతాలు ఆలపించి కేక్ కట్‌చేస్తారు. కొన్ని చర్చిలలో క్రీస్తు రాకకు గుర్తుగా కొవ్వత్తులు వెలిగించి క్యాండిల్ సర్వీస్ నిర్వహిస్తారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ క్రిస్మస్ కానుకలు పంచుకుంటారు. పేదలకు నూతన వస్త్రాలు పంచిపెడతారు. అనంతరం అందరూ కలసి క్రిస్మస్ విందు ఆరగిస్తారు.

# ఎంజీఆర్‌కు ఘననివాళి

ప్రజాభూమిప్రతినిధి – నగరి



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే పార్టీ వ్యవస్థాపకులు ఎంజీ రామచంద్రన్ 38వ వర్ధంతి వేడుకలు మునిసిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఏఐఏడిఎంకే నాయకులు నగరి, కొత్తపేట, సత్రవాడ, చింతలపట్టెడ, ఏకాంబరకుప్పం ప్రాంతాల్లో ఎంజీఆర్ శిలావిగ్రహానికి, చిత్రపటాలకు పూలదండలు వేసి, పూజలు చేసి నివాళులర్పించారు. ఎంజీఆర్ ముఖ్యమంత్రిగా తమిళ ప్రజలకోసం అమలు చేసిన పథకాలను, చేసిన సేవలను నెమరువేసుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు. ఏఐఏడిఎంకె ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి వి.ఆంబ్రోస్ విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముత్తుకుమరన్, బాబునాయుడు, గోవిందస్వామి, పాండు, కైలాసం, కెసీ షణ్ముగం, నటరాజన్, మోహన్‌రాజ్, మనోహర్, యువతనాయకుడు దీపన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమిప్రతినిధి – నగరి




ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత వెబ్సైట్స్‌ను నమ్మి మోసపోవద్దని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ తెలియజేశారు. బుధవారం కళాశాలలో కన్స్యూమర్ క్లబ్ విభాగం ఏర్పాటుచేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆన్‌లైన్ వ్యాపారాలు ఎక్కువయ్యాయన్నారు. నమ్మకమైన, ప్రభుత్వ గుర్తింపు పొందిన వెబ్సైట్స్ ద్వారానే ఆన్లైన్లో వస్తువులను, సేవలను పొందాలని, లేదంటే మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వినియోగదారుడు కాని వ్యక్తి ఉండరని కావున జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వినియోగదారుల కోర్టుల గురించి, వాటి విధి, విధానాల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వినియోగదారుల కోర్టులు సులభమైన విధివిధానాలను అవలంభిస్తాయని స్వయంగా మన కేసును మనవే వాదించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. వినియోగ దారులు నష్టానికి, మోసానికి గురికాకుండా చూడటమే-వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం 1986 మరియు 2019 (సవరణ చట్టం) ముఖ్య ఉద్దేశ్యమని కళాశాల కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్‌రెడ్డి నాయక్ అన్నారు. ధర, నాణ్యత, పరిమాణం విషయంలో వినియోగ దారులు నష్టానికి, మోసానికి గురికాకుండా చట్టం మనకు రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ కోఆర్డినేటర్ రామాంజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోపి, జేకేసీ మెంటార్ లాల్‌భాషా, అద్యాపకులు హరికృష్ణ, కిరణ్‌కుమార్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు ఎమ్మెల్యేకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన తీగల సురేష్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ ను కోట పట్టణానికి చెందిన తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తీగల సురేష్ బాబు బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నెల్లూరులో తన ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తీగల సురేష్ బాబును ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ ఆప్యాయంగా పలకరించారు. కోట పట్టణ రాజకీయాల పై ఇరువురు కొంత సేపు చర్చించుకున్నట్టు తెలిసింది...

# ఏఐ ఆధారిత సుస్థి

## సాంకేతికతలపైఎంబీయూ రీసెర్చ్ కాన్క్లేవ్-2025..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

ఏ.రంగంపేట శ్రీసాయినాథ్ నగర్ లోని మోహన్ బాబు యూనివర్సిటీ లో మంగళవారం రీసెర్చ్ కాన్ క్లేమ్ 2025ు "ఏ 1-డ్రైవెన్ సస్టైనబుల్ టెక్నాలజీస్ ఫర్ ఎనర్జీ, హెల్త్ అండ్ సొసైటీ" ను విజయవంతంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల కార్యక్రమం ద్వారా పరిశోధన, వినూత్న ఆవిష్కరణలు మరియు అంతరశాఖల అధ్యయనాలపై విశేష చర్చలు జరిగాయి. కాన్క్లేవ్‌లో 300కు పైగా పరిశోధకులు మరియు 200 మంది విద్యార్థులు వివిధ విభాగాల నుంచి చురుకుగా పాల్గన్నారు. కాన్కేవ్‌లో 290 పరిశోధనా పోస్టర్లు ప్రదర్శించబడటం విశేషంగా నిలిచింది. వీటిలో దాదాపు 20 పరిశోధనలు పేటెంట్ సాధించే అవకాశాలు ఉన్నవిగా గుర్తించబడటం, యూనివర్సిటీలో పెరుగుతున్న ఇన్నోవేషన్ మరియు మేధాసంపత్తి సృష్టిపై ఉన్న దృష్టిని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాహాజరైన, తిరుపతిఎస్‌విమ్స్, వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఆర్.వి.కుమార్, ప్రేరణాత్మక మరియు దూరదృష్టిగల ప్రసంగం చేశారు. భారతీయ జీవనశైలి, ఆరోగ్య వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు మరియు సాంకేతికతల సమన్వయం ద్వారా సుస్థిర పరిష్కారాలు సాధ్యమవుతాయని ఆయన వివరించారు. అదేవిధంగాతిరుపతి ఐఐటి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సి ఎస్ ఆర్ సి డీన్ డా. ఈ. అనిల్ కుమార్ గాఢమైన పరిశోధనలపై ఆధారపడిన ఇన్నోవేషన్ ఎలా సుస్థిర సాంకేతిక పరిష్కారాలుగా మారుతుందో విశ్లేషించారు. ఈ కాన్క్లేవ్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామ్‌రావు నేతృత్వంలో నిర్వహించగా, రిజిస్ట్రార్ డా. కె. సారధి పరిపాలనా సహకారం అందించారు. డీన్ (రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్) ప్రొఫెసర్ అవిరేని శ్రీనివాసులు , స్కూల్ డీన్లు, డిప్యూటీ డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థుల సమిష్టి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించారు. ఈ రీసెర్చ్ కాన్క్లేవ్ జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా పరిశోధన మరియు ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడంలో మోహన్ బాబు యూనివర్సిటీ యొక్క నిబద్ధతను మరోసారి చాటింది.



# కోటలో ఘనంగా దివంగత మహానేత నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 99వ జయంతి వేడుకలు

**● సుమారు 64 ఏళ్ల సుదీర్ఘ రాజకీయాలు చంద్రయ్య సొంతం నిని16 ఏటా నుండి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన చంద్రయ్య ● 1947లో కోట గ్రామ మున్సిబ్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్.సి.ఆర్ ● 1953లో ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లా బోర్డ్ మెంబర్‌గా ఎన్.సి.ఆర్ ● 1958-62 వరకు కోట సమితి అధ్యక్షుడు ఎన్.సిఆ.ర్ ● 1962 -62 వరకు నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా పని చేసిన ఎన్.సి.ఆర్ నిని 5 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రశేఖర్ రెడ్డి కెదక్కుతుంది ● 1962-70 వరకు నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్.సి.ఆర్ ● 1983లో వెంకటగిరి శాసన సభ్యులుగా ఎన్.సి.ఆర్ ● 1984-89 వరకు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఛైర్మన్‌గా పని చేసిన ఎన్.సి.ఆర్ ● 1995లో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్‌గా పని చేసిన ఎన్.సి.ఆర్ నినిఎన్.సి.ఆర్ సేవలు చిరస్మరణీయం అజరమరం ● చంద్రశేఖర్ రెడ్డి వారసులుగా యువ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నినికోటలో ఘనంగా ఎన్.సి.ఆర్ జయంతి వేడుకలు**

ప్రజాభూమి ప్రతినిధి – కోట







నెల్లూరు జిల్లా అంటే మనకి ముందుగా గుర్తుకు వచ్చేది రాజకీయాలు. రాజకీయ రంగంలో ఈ జిల్లాకు చెందిన వారు ఏంతో మంది జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. ఉమ్మడి మద్రాస్ రాజకీయాల్లోకి వస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను శాసించిన రాజకీయ ఉద్దండులకు నిలయమైన నెల్లూరు జిల్లాలో మహనీయులు రాజకీయ దురంధరుడు నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురించి ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలి. నేడు మహనీయులు చంద్రశేఖర్ రెడ్డి 99 వ జయంతి సందర్భంగా ప్రజా భూమి స్పెషల్ స్టోరీ.. నినినల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి నెల్లూరు జిల్లా కోట గ్రామంలో సంపన్న జమీందారు కుటుంబంలో 24-12-1926లో జన్మించారు. చిన్న వయసులోనే తల్లిదండ్రుల ను కోల్పోవడంతో 16 ఏటానే కాంగ్రెస్ పార్టీ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లో అడుగుపెట్టి యువనేతగా జిల్లాలో ఎదుగుతూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే జిల్లాలో ఆనం కుటుంబ రాజకీయ ఒత్తిడిని తట్టుకొని జిల్లా పరిషత్ ఎన్నికల్లో నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెండో సారి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికవడంతో ఆయన పేరు మారుమోగింది. అప్పటి కోట సమితి అధ్యక్షుడుగా ఉన్న నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎదిగేందుకు చంద్రశేఖర్ రెడ్డి అండగా నిలిచారు. శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారు. 1972లో జరిగిన జై ఆంధ్రా ఉద్యమంలో పాల్గొని నెల్లూరు జిల్లాలో ఉద్యమాన్ని విజయవంతం చేశారు. నల్లపరెడ్డి సోదరులు జిల్లా రాజకీయాల్లో పట్టు సాధించారు. ఎమర్జెన్సీ విధించిన సమయంలో కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేసి పార్టీకి రాజీనామా చేశారు. 1977లో ఎమర్జెన్సీ ఎత్తివేసిన తరువాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ నెల్లూరు జిల్లాలో నల్లపరెడ్డి సోదరులు తీరుగులేని నేతలుగా ఎదిగారు.


64ఏళ్ల సుదీర్ఘ రాజకీయ దురంధరుడు చంద్రయ్య సొంతం నిని16 ఏటా నుండి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన చంద్రయ్య అలుపెరుగని పోరాట యోధుడుగా రాజకీయాల్లో రాణించారు. తండ్రి చనిపోయిన తరువాత కుటుంబ బాధ్యతలు చేపట్టి సోదరి సోదరుల ఉన్నతికి అహర్నిశలు శ్రమించారు. అదేవిధంగా విశ్వసనీయత రాజకీయాలు చేస్తూ ప్రజానేతగా ఎదిగారు. 1947 లో కోట గ్రామ మున్సిబ్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.సి.ఆర్ 1953లో ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లా బోర్డ్ మెంబర్ గా..1958-62 వరకు కోట సమితి అధ్యక్షుడుగా..1962 - 62 వరకు నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ గా..1962 - 70 వరకు నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ గా పని చేసి ఆ పదవులకె వన్నె తెచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వం నుండి ప్రత్యేక జి.ఓను తీసుకొని వచ్చి 5 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. మారుమూల ప్రాంతాల్లో కూడా ఉన్నత పాఠశాలలు నిర్మించి పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి విద్యను అందించారు. 1983లో వెంకటగిరి రాజలా కోట చెందిన వెంకటగిరి శాసన సభ్యులుగా గెలిచి చరిత్ర సృష్టించారు. 1984 - 89 వరకు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఛైర్మన్ గా..1995లో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్ గా..పని చేసి ఆ పదవులకే వన్నె తెచ్చారు. 24-12-1926 జన్మించిన చంద్రశేఖర్ రెడ్డి, 26-3-2006న మృతి చెందారు. చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలు అజరమరంగా ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచి ఉంటాయి. దృఢచిత్తుడు, ధైర్యశాలి, నిజాయితీ పరుడు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న తన రాజకీయ అభివృద్ధికి కాకుండా ప్రజల పన నిలిచి వారి కోసం కృషి చేస్తూ వచ్చారు. ఏంతో మంది సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన యువతను ఎదిగేందుకు చేయూత నిచ్చారు. ప్రజల సంక్షేమం కోసమే అని భావించి ఉన్నతమైన రాజకీయ పదవులను చేపట్టకుండానే నెల్లూరు జిల్లా రాజకీయాలను శాసించి, చివరి వరకు ప్రజల సమస్యల కోసమే పోరాడి జిల్లా ప్రజల మదిలో నిలిచిపోయిన వ్యక్తి నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.నిని టీడీపీ అంటే నల్లపరెడ్డి అన్నట్లు చేసిన చంద్రశేఖర్ రెడ్డి నినిమహనీయులు నల్లప రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎన్.టి.ఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి టీడీపీ ఆవిర్భావం నుండి తుది శ్వాస వరకు చంద్రశేఖర్ రెడ్డి టీడీపీలోనే కొనసాగిన ఘనత ఆయనకె దక్కింది. టీడీపీ అంటే చంద్రశేఖర్ రెడ్డి అన్నట్లు ఉమ్మడి నెల్లూరు జిల్లా లో సాగింది. ఆయన రాజకీయ వారసులుగా తనయుడు హరనాధ్ రెడ్డి కొనసాగారు. హరనాధ్ రెడ్డి మృతి అనంతరం చంద్రశేఖర్ రెడ్డి రాజకీయ వారసులుగా మనవడు నల్లపరెడ్డి వినోద్ కుమార్ కొనసాగుతూ.. రాజకీయాల్లో రానిస్తున్నారు.నిని ఎందరికో రాజకీయ ఓనమాలు నేర్పిన చంద్రశేఖర్ రెడ్డి నినిమహనీయులు నల్లప రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాలకు పునాదులు వేశారు. ఆయన తమ్ముళ్లకు రాజకీయ ఓనమాలు నేర్పారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డికి రాజకీయ గురువు చంద్రశేఖర్ రెడ్డి, బల్లి.దుర్గాప్రసాద్, పాశిం సునీల్ కుమార్ ఇలా ఎంతో మందికి రాజకీయ ఓనమాలు నేర్పిన ఘనత చంద్రయ్య కె దక్కుతుంది. ఆయన ప్రజల మధ్య లేకున్నా ఆయన ఇచ్చిన ఉద్యోగాలు వల్ల వేలాది మంది కుటుంబాలు నేడు సుభిక్షంగా జీవిస్తున్నారు. కోటలో చంద్రశేఖర్ రెడ్డి విగ్రహం నెలకొలపాలని కోట ప్రజలు, అభిమానులు కోరుకుంటున్నారు...

# చంద్రగిరిలో ఎం జి ఆర్ ఫిజియోథెరపీకళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమిప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలోని రాముల వారి గుడి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంజీఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కళాశాలను మేనేజింగ్ డైరెక్టర్ గగన్ కుమార్‌మరియు యాజమాన్యం ఆహ్వానం మేరకు బుధవారంముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసి కళాశాలను ప్రారంభించారు.ఫిజియోథెరపీ రంగంలో ఆధునిక మార్పులకు అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో కళాశాల ఏర్పాటు పై ఎమ్మెల్యే అభినందనలుతెలిపారు.



విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలపై ఆరా తీసి హర్షం వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రామచంద్రారెడ్డి కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభివర్ణించారు.చంద్రగిరిలో'కైలాస దామం' (శ్మశాన వాటిక) ఏర్పాటు కోసం రామచంద్ర రెడ్డి కుటుంబంరెండు ఎకరాలు 10 సెంట్ల విలువైన స్థలాన్ని ఉచితంగా అందించారని,ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా కుటుంబం ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ కళాశాల స్థాపన పట్టణానికి గర్వకారణంఅన్నారు. ప్రజా సేవ పట్ల రామచంద్రారెడ్డి కుటుంబానికి ఉన్న నిబద్ధత ఆదర్శనీయమని తెలిపారు.చంద్రగిరి మరియు పరిసర ప్రాంత యువతకు వైద్య విద్యలో మెరుగైన అవకాశాలు కల్పించడమేలక్ష్యంగా,ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఉచిత సేవలు అందిస్తారని అన్నారు.దూర ప్రాంతాలకు వెళ్లకుండానే స్థానికంగా ఫిజియోథెరపీ విద్య పొందే అవకాశం.ఎమ్మెల్యే విచ్చేసినందుకు మేనేజింగ్ డైరెక్టర్ గగన్ కుమార్, యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు భారీగా పాల్గొన్నారు.



# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పేదలకు వస్త్రలు, కేకులు, భోజన పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం





వేదురుకుప్పం మండలం పరిధిలోని పచ్చికపాలెం గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తి భావంతో, సేవా స్ఫూర్తితో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు మరియు సేవా సంస్థల సహకారంతో సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 75 మందికి పైగా పేద మరియు అవసరమైన కుటుంబాలకు కొత్త బట్టలు, చీరలు మరియు క్రిస్మస్ కేకులు పంపిణీ చేయడంతో పాటు, అందరికీ భోజన ఏర్పాట్లు చేసి వడ్డించారు. ఈ సేవా కార్యక్రమం గ్రామంలో ఆనందం, ఆత్మీయతను నింపింది. ఈ కార్యక్రమానికి పుత్తూరు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ టీడీపీ సీనియర్ నాయకులు డా. పి. రవికుమార్ శ్రీమతి పి. హిందుమతి, ముఖ్య అతిదులుగా హాజరై పేదలకు వస్త్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేదల సేవే నిజమైన క్రిస్మస్ సందేశం. ప్రేమ, దయ, పంచుకోవడమే క్రిస్మస్ యొక్క అసలు అర్థం" అని తెలిపారు.నిఅలాగే ఈ కార్యక్రమంలోనినిరెవ్. పాల్ మహేంద్ర ఎస్ ఏ ఎల్ సి పుత్తూరు పాస్టర్, రెవ్. చంద్రశేఖర్ ఎస్ ఏ ఎల్ సి పాస్టర్, దీపక్ ఎస్ ఏ ఎల్ సి మెడికల్ బోర్డ్ చైర్మన్ ఆనంద్, భోపాల్ , ఏసు తో పాటు గ్రామ పెద్దలు పాల్గొని తమ ఆశీస్సులు అందించారు. క్రిస్మస్ కేక్ కట్టింగ్ అనంతరం గ్రామస్తులందరూ కలిసి భోజనం చేయడంతో వేడుకలు మరింత సంతోషభరితంగా కొనసాగాయి. పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల నుండి విస్తృత ప్రశంసలు పొందింది.నిఈ విధమైన సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను మరింత బలోపేతం చేస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.



# ప్రకృతి వ్యవసాయ రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలి : ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ చినబాబు

### రసాయన ఎరువులకు స్వస్తి పలికి ప్రకృతి వ్యవసాయ చేయాలి : టిడిపి అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి

### ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళల పాత్ర కీలకం-డిఆర్డిఏ పిడి శోభన్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రైతు సాధికార సంస్థ మరియు మండల మహిళా సమాఖ్య సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ చిన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తున్నదన్నారు. ప్రకృతి వ్యవసాయ పంటలను సాగుచేసే రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిన అవసరాన్ని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పంటలను వారపు సంతలలో కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రకృతి వ్యవసాయదారులకు పలు సూచనలు చేశారు. కాలుష్యం పెరిగిపోతున్న నేటి పరిస్థితులలో ప్రకృతి వ్యవసాయంతో పండించే కూరగాయలు, ధాన్యాలను తప్పక వాడాలని





సూచించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహార ధాన్యాలను తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యంగా ఉండగలమన్నారు. రసాయనిక ఎరువులకు స్వస్తి పలికి సేంద్రియ వ్యవ సాయం వైపు మొగ్గు చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. ప్రకృతి వ్యవ సాయ ప్రధానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని గుర్తు చేశారు.నిడిఆర్డిఏ పిడి శోభన్ బాబు మాట్లాడుతూ బి ఆర్ సి సెంటర్ల అభివృద్ధికి రుణ సహాయం ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ సాగు వైపు మారాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ పట్టాభి రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ వివరించారు. ఖరీఫ్ లో పంట సాగుకు అవసరమయ్యే కషాయాలను రైతులకు బిఆర్సి నిర్వాహకులు అందుబాటులో ఉండి అందించాలని సూచించారు. కార్యక్రమంలోని యంగ్ ఎగ్జిక్యూటివ్ లీడ్ మనోజ్, మండల విద్యాశాఖ అధికారి మార్కొండ నాయుడు, మండల ఎస్సై భక్తవత్సలం, మండల వ్యవసాయ అధికారి మమత, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జయ కిషోర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ విజయ్ కుమార్, ఏపిఎం గురుమూర్తి, మండల టీం లీడర్ విమల, రైతు సాధికార సంస్థ కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ విజ్ఞాన సమ్మేళన కార్యక్రమం

- కార్యక్రమానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్
- ముందస్తు భద్రత ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి: ఎస్పీ సుబ్బరాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 26 వ తేదీన భారతీయ విజ్ఞాన సమ్మేళన కార్యక్రమానికి హాజరుకానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుదవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సిఎం పర్యటన ఏర్పాట్లపై ఏ ఎస్ ఎల్ లో (ముందస్తు భద్రత లైజన్) భాగంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, డి ఆర్ ఓ నరసింహులు, అడిషనల్ ఎస్పీలు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఈ నెల 26 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారతీయ విజ్ఞాన సమ్మేళన కార్యక్రమానికి రానున్నారని, ముందుగా ఉదయం 9.50 గంటలకు ఎస్వి అగ్రికల్చర్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన 10.20 గంటలకు జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో జరిగి భారతీయ విజ్ఞాన సమ్మేళన కార్యక్రమానికి హాజరవుతారని, ఆ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.35 గంటలకు డిస్టిక్ పోలీస్ ఆఫీసుకు చేరుకొని ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు.. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్లు ఏర్పాటు, నిరంతరాశీయగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించు ప్రదేశాలలో ఎక్కడ కూడా గుంతలు ఉండే రోడ్లు ఉండరాదని వాటి ఏర్పాట్లు చూడాలని తెలిపారు. ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా సీరియస్ గా విధులు నిర్వహించాలని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. హెలిప్యాడ్ వద్ద పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. హెలిప్యాడ్ నుంచి మెయిన్ వేదిక కార్యక్రమం వరకు రూట్ మ్యాప్లను, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి పనులను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ఎస్పీ సుబ్బరాయుడు, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ మోర్య, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డి.పి. ఓ సుశీల దేవి, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కెవిబి పూరం ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## ప్రజా దర్బార్ లో 140 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

### అర్జీదారులకు అన్నదానం చేసిన ఎమ్మెల్యే - క్రైస్తవ సోదరులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు బుధవారం ఉదయం కెవిబి పూరం లో కోనేటి ఆదిమూలం నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రజా దర్బార్ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా



పట్టణాలతో పాటు మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలోనూ స్థానిక ఎమ్మెల్యేలు ద్వారా నిర్వహించి ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్నారన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ ప్రజా దర్బార్ ఘనత మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆదిమూలం కొనియాడారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు అందించారు. మొత్తం 140 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే చిన్న సమస్యలను అక్కడే ఉన్న ఎంపీడీఓ, తహశీల్దారు, ఇతర శాఖలకు చెందిన అధికారుల ద్వారా తక్షణ పరిష్కార మార్గం చూపగా.. పెద్ద సమస్యలను జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి వారం లోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, అందులో భాగంగానే ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అర్జీల అందించడం గమనార్హం.నిని అన్నదానం, క్రిస్మస్ సంబరాల్లో ఎమ్మెల్యే నినిఅనంతరం ప్రజాదర్బార్ కు వచ్చిన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ప్రారంభించారు. చివరగా క్రైస్తవ సోదరులతో కలిసి ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, తహశీల్దారు, డిప్యూటీ ఎంపిడిఓ, డీ ఈ, మండలానికి చెందిన ఇతర శాఖల అధికారులు, అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు ఎవరి సొంతం కాదు..ప్రజలందరి

### సింగల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం కాటూరు సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల ఆత్మీయ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ..బ్యాంకు ఏ ఒక్కరిది కాదు, ఇది ప్రజలది. రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార బ్యాంకులు పని చేయాలి అని అన్నారు. రైతులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని



మండలంలోని పెద్ద రైతులు వారికి అవసరమైన రుణాల కొరకు ఒక ఎకరాకు మూడు లక్షల రూపాయలు అందచేస్తారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రైతులందరికీ మంచి జరుగుతుందని మన అగ్రికల్చర్ అధికారి కే.షణ్ముగం యూరియా పై కొరత లేకుండా అందరికీ అందుబాటులో తెచ్చారని తెలిపారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గం కో – ఆర్డినేటర్ శంకర్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ మధు నాయుడు, ఎంపీటీసీ, మనోహర్ నాయుడు, కార్తీక్ నాయుడు, చెరుకూరి ముని చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

నిప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.యన్.కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా



వ్యాస రచన, వక్తృత్వం, మాక్ షాప్ కార్యక్రమం, నినాదాల పోటీలు వంటి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.నిఈ కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ-2 ముని సుబ్రమణ్యం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులు, బాధ్యతల పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మాక్ షాప్ కార్యక్రమం ద్వారా వినియోగదారుల మోసాలు, జాగ్రత్తలు గురించి ప్రత్యక్షంగా అవగాహన కలిగింది. ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వినియోగదారుల చైతన్యం పెరిగిందని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు...

## ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులకు పల సరుకులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు టౌన్ నందు పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని



కోరుకుంటూ..గూడూరు లూథరన్ చర్చి ఆవరణం నందు నిరుపేదలైన 15 క్రైస్తవ సోదరుల కుటుంబాలకు 18 రకాల పల సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరావతి హాస్పిటల్ అధినేత డాక్టర్ రమణయ్య, మరియు వారి సతీమణి నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ..ప్రతి నెల క్రమం తప్పకుండా తన తండ్రి పొణకా ఆదిశేషా రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లికార్జున్ రెడ్డి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారి కుటుంబం అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అమరావతి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రమణయ్య, మాట్లాడుతూ..ప్రగతి సేవా సంస్థ వారానికి రెండు మూడు రోజులు ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తను కూడా ప్రతి నెలలో ఒక రెగ్యులర్ ప్రోగ్రాంకు ప్రగతి సేవ సంస్థ ద్వారా ఒక కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి. చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి.శ్రీనివాసులు టీచర్ మామడూరు.రాధయ్య, పిడి కరిముల్లా, డివిఎంసి వెంకటేశ్వర్లు , వాచ్ షాప్ రాము, కెఆర్ఎం, నవీన్ జయకుమార్, పోతిరెడ్డి పెంచలయ్య, డిష్ నాగరాజ్, యశ్వంత్, గోల్డ్ షాప్ మల్లికార్జున్, శ్యామ్, అమరయ్య నాయుడు, పిల్లెల.శ్రీనివాసులు, సంచి ముని ప్రసాద్, కోట వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు...

## హిందూ సమాజం చైతన్యవంతం కావాలి

### కమలానంద భారతి స్వామిజీ, భువనేశ్వరి పీఠం గన్నవరం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



హిందూ సమాజం చైతన్యవంతం కావాలని గన్నవరం భువనేశ్వరి పీఠం అధిపతి శ్రీ కమలానంద భారతి స్వామీజీ కోరారు. తిరుపతి జిల్లా కోట పట్టణంలోని శ్రీశ్రీ కోటమ్మ ఆలయం వద్ద



బుధవారం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలానంద భారతి స్వామిజీ భువనేశ్వరి పీఠం గన్నవరం, శ్రీ కోట సునీల్ విజయదుర్గ ఉప పీఠాధిపతి విచ్చేశారు. ఈ సందర్భంగా కమలానంద భారతి స్వామీజీ మాట్లాడుతూ..శతాబ్దాలు నుంచి హిందువుల విచ్చిన్నానికి దాడులు జరుగుతున్నాయి అన్నారు. ఈ దాడుల్ని అరికట్టాలంటే హిందువులంతా సమైక్యంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో ఆధునిక భావ జాలంతో సంస్కృతి సాంప్రదాయాలు విచ్ఛిన్నమవుతున్నాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పై ఉందన్నారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయడం లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం పని చేస్తుందన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ స్థాపించబడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమాజం పట్ల గౌరవం, ఏకాత్మతా భావన స్వధర్మం పట్ల అంకిత భావం వంటి వాటిని విక్షింపజేసేందుకు హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది హిందువులు పాల్గొన్నారు...

## ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి – విజయపురం



మండలంలోని పన్నూరు సీఎస్ఐ చర్చిలో బుధవారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్‌నివేడుకల్లో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో పానిల్గొన్న ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనారిటీనిసంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పాస్టర్లకు గౌరవవేతనం ఇచ్చి ప్రభుత్వం ఆదుకుందన్నారు. అనంతరం క్రినిస్మస్ కేకు కట్ చేసి పంచారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీపతిరాజు, మండల టీడీపీ అధ్యక్షుడునిరమేష్ రాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, టీడీపీ నాయకులు బాబు, పెరుమాళ్, దురైరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఏలుమలై పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్తో కలిసి ముందస్తు భద్రత ఏర్పాట్లు

### పెందుర్తి వెంకటేష్తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



తిరుపతి జిల్లా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి ముఖ్యమంత్రి పర్యటించు ప్రదేశాలలో ఏర్పాట్లపై ఎస్పీ సుబ్బరాయుడు, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ మోర్య, అడిషనల్ ఎస్పీలతో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్.



## సామాన్యులకు సైతం చేరువవుతున్న సాంకేతిక పరిజ్ఞానం

**ఆధునిక ప్రజల అవసరాలను తీర్చే అవర్స్ యూనిటి యాప్‌నినిఅవర్స్ యూనిటి అనే యాప్ లోగోను ఆవిష్కరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో



సాంకేతిక పరిజ్ఞానం సామాన్యులకు సైతం చేరువవుతోంది. ఆధునిక ప్రజల అవసరాలను తీర్చే సరికొత్త అవర్స్ యూనిటీ యాప్ అందుబాటులో కొచ్చింది. స్మార్ట్ ఫోన్లో అవర్స్ యూనిటి అనే యాప్ ను డౌన్ లోడ్ చేసుకుంటే పలు సేవలను ఇందులోనే వేగంగా పొందవచ్చు. ఈ నేపథ్యంలో ఈ అవర్స్ యూనిటి యాప్ లోగోను చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆవిష్కరించారు. అవర్స్ యూనిటిః యాప్ రూపకర్తను ఆయన అభినందించారు.ని కొత్తగా రూపొందించిన ఈ యాప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సేవలందించనుంది. వినియోగదారులకు కావలసిన ఆహార పదార్థాలు, ఫ్యాషన్ డెలివరీ, గృహాలకు సంబంధించిన ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సురక్షితమైన రవాణాకు సంబంధించిన అన్ని సేవలను ఈ యాప్ ద్వారా సులభంగా, వేగంగా పొందవచ్చు.

## నూతన ఆవరణలోకి మారిన శ్రీసిటీ పోస్టాఫీసు

**అందుబాటులో ఆధార్, బ్యాంకింగ్, ఆన్లైన్ సేవలు**

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



శ్రీసిటీ సబ్ పోస్టాఫీసు మరో నూతన ఆవరణలోకి మారింది. స్థలాభావం కారణంగా పాత కార్యాలయం సమీపంలోని విశాల శ్రీసిటీ ఈట్ (స్టీట్ భవనంలోకి మార్చారు. బుధవారం నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ బివి శ్రీనివాసులు, ఎస్ఐ ప్రియాంక, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, సెక్యూరిటీ చీఫ్ రమేష్, సబ్ పోస్ట్ మాస్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, పోస్టల్ డివిజినల్ ఇన్స్పెక్టర్ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నుంచి శ్రీసిటీ పోస్ట్ ఆఫీసులో కొత్తగా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీంతో పాటు పలు రకాల బ్యాంకింగ్, ఇన్సూరెన్సు, ఆన్లైన్ సేవలు పొందవచ్చన్నారు. ఆర్ డి, టి డి, ఎం ఐ ఎస్, ఎన్ ఎస్ సి, కె వి పి, పి పి ఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ తదితర పథకాల ద్వారా మెరుగైన ప్రయోజనాలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత మరియు సేలరీ సేవింగ్స్ ఖాతాలు ప్రారంభించవచ్చని, ఖాతాలతో పాటు తక్షణమే ఏటిఎం కార్డులు కూడా జారీ చేస్తామని వెల్లడించారు. ఇంకా ఐపిపిబి (ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్) ద్వారా కూడా పలు రకాల సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. శ్రీసిటీ ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలు పోస్టాఫీస్ సేవలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో అంబరాన్నంటిన క్రిష్మస్ సంబరాలు

**శాంటక్లోస్, ఏంజెల్స్ వేషధారణలో అలరించిన విద్యార్థులు**

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో డైరెక్టర్ విద్యాప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ మన అందరినీ మానవత్వ సేవలో ప్రేరేపిస్తూ.. మెరుగైన భవిష్యత్తు కోసం ప్రేరణ ఇస్తుందని సాటి మనిషి పై ప్రేమ, కరుణ, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అని ఆ కరుణామయుని దీవెనలు విద్యార్థుల అందరికీ ఉండాలని బి.యన్ కండ్రిగ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు మరియు మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు శాంటక్లోస్, ఏంజెల్స్ వేష ధారణతో అలరించి తోటి విద్యార్థులను ఆనందింపచేశారు. అనంతరం స్వీట్స్, చాక్లెట్స్ పంచి పెట్టారు. కార్యక్రమంలో విద్యాస్ వికాస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## క్రిస్మస్ సందర్భంగా శ్రీమతి గుణకాల లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేకులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీమతి గునకల లక్ష్మీప్రసన్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ గునకల ధనంజయ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని పరిశుద్ధ పేతురు లూథరన్ చర్చ ఆవరణంలో నియోజకవర్గంలోని వెంకటగిరి, బాలాయపల్లి డక్కిలి మండలాల పరిధిలోని 75 క్రిస్టియన్ చర్చిలకు కేక్స్ పంపిణీ చేశారు. గుణకల ధనంజయ సతీమణి లక్ష్మీప్రసన్నా జ్ఞాపకార్థం నేక ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుణకల ధనంజయ క్రిస్టియన్ సోదరులు సంతోషాలతో క్రిస్మస్ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్లు గుణకాల ధనంజయ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రార్థనలు నిర్వహించి కేకులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీప్రసన్నా చారిటబుల్ ట్రస్ట్ ట్రెజరర్ ఎస్. జైచంద్ర, ఎన్.పాల్ మనోహర్, డాక్టర్ వెంధోటి బాబు, కె.ప్రభాకర్, మరియు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు...

## కర్మ క్రియల్లో పాల్గొని సంతాపం తెలియజేసిన దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన పలువురు కర్మ క్రియలలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన అంజూరు.తారక శ్రీనివాసులు బుధవారం కొండమెట్టకు చెందిన శెట్టిపల్లి పరమేశ్వరరావు, బహుదూర్ పేట చెందిన ఎన్.శాంతమ్మ తొట్టంబేడు మండలంలోని దిగువ కొణతనేరికి చెందిన కోవి.శారదమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. బుధవారం వారి స్వయ గృహాల ముందు నిర్వహించిన కర్మక్రియల్లో అంజూరు.తారక శ్రీనివాసులు పాల్గొని వారి చిత్రపటాలకు మాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుమ్మడి.బాలకృష్ణయ్య, వైఎస్ఆర్సిపి స్టేట్ సెక్రెటరీ కంఠ ఉదయ్ కుమార్ పట్టణ, యువజన అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, సుధీర్, ప్రసాద్, బుగ్గ.హరి, తదితరులు పాల్గొన్నారు...

# వైకుంఠ ఏకాదశి దర్శనం కల్పించడంలో సామాన్య భక్తులకు పెద్ద పీట : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

**వైకుంఠ ఏకాదశి కి పటిష్ట బందోబస్తు**

**టికెట్లు కేటాయించిన భక్తులు సమయానికే దర్శనానికి రావాలి : జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుమల:

వైకుంఠ ఏకాదశి దర్శనం కల్పించడంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుదువారం వైకుంట ఏకాదశి లో భాగంగా తీసుకున్న భద్రతా ఏర్పాట్ల పై జిల్లా ఎస్.పి తో కలిసి మీడియా మిత్రులతో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేదీ వరకు పది రోజుల పాటు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం సక్రమంగా కల్పించేందుకు టీటీడీతో పాటు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని చెప్పారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై రెండు రోజుల క్రితమే జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి, గౌరవ దేవాదాయ శాఖ మంత్రి, రాష్ట్ర హోంశాఖ మంత్రి కలిసి తిరుపతిలో టీటీడీ అధికారులతో పాటు జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు.



అంతకుముందే టీటీడీ మరియు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పలు సమీక్షలు నిర్వహించాయని పేర్కొన్నారు. పది రోజుల పాటు జరగనున్న వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాల్లో భాగంగా మొదటి మూడు రోజులు ద్వాదశి, ఏకాదశి, త్రయోదశి రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. టీటీడీ ప్రవేశపెట్టిన ఈ లింక్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది భక్తులు దర్శన టికెట్లు పొందినట్లు చెప్పారు. అలాగే గౌరవ దేవాదాయ శాఖ మంత్రి గారు పది రోజుల దర్శనాల్లో సుమారు 90 శాతం సామాన్య భక్తులకు అవకాశం కల్పించామని, వీఐపీ మరియు వీవీఐపీ దర్శనాలకు 10 శాతం కన్నా తక్కువగా మాత్రమే అవకాశం ఇచ్చామని వెల్లడించినట్లు తెలిపారు. టీటీడీ సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇస్తూ దర్శన సమయాన్ని ఎక్కువగా కేటాయించిందన్నారు. స్థానిక భక్తులకు కూడా దర్శన సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుపతి పట్టణంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, శానిటేషన్ ఏర్పాట్లు కూడా పటిష్టంగా చేపట్టామని చెప్పారు. టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కలిగిన భక్తులు సులభంగా తిరుమల చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా పది రోజుల పాటు సుమారు 3,000 మంది పోలీసు సిబ్బందిని నియమించామని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.



జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేదీ వరకు జరగనున్న వైకుంఠ ఏకాదశి ద్వార దర్శన ఏర్పాట్లలో భాగంగా తిరుమల–తిరుపతి ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు మరియు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టీటీడీ ప్రవేశపెట్టిన ఈ లింక్ ద్వారా టికెట్లు పొందిన భక్తులకు రోజుకు 60,000 మందిని దర్శనానికి అనుమతిస్తున్నట్లు చెప్పారు. టికెట్లు పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీ మరియు సమయంలోనే దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టామని తెలిపారు. టీటీడీ బోర్డు మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సవివరంగా చర్చించారని అన్నారు. తిరుపతిలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, అలిపిరి, శ్రీవారి మెట్లు, స్థానిక దేవాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా డ్రోన్లు, సీసీ కెమెరాల సహాయంతో నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. టీటీడీ లింక్ ద్వారా దేశవ్యాప్తంగా టికెట్లు పొందిన భక్తులకు అవగాహన కల్పించడంలో మీడియా మిత్రులు సహకరించాలని కోరారు. భక్తులు తమకు కేటాయించిన సమయానికే రావాలని, అలా చేస్తే రద్దీ తగ్గి ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. రద్దీ దృష్ట్యా పార్కింగ్ మరియు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఆర్టీసీ బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న భక్తులు స్థానిక తిరుపతి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ద్వార దర్శనం పేరిట కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని, టోకెన్లను ఇతరులకు ఇచ్చే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. టోకెన్ స్లాట్ అలాట్ అయిన భక్తులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు లేదా గుర్తింపు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా, అధికారిక మీడియా మరియు వెబ్‌సైట్ల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీలకు అత్యాధునిక మొబైల్ ఫోన్లు అందించిన కూటమి ప్రభుత్వం

**348 అంగన్వాడి కేంద్రాలకు శాంసంగ్ 5జీ మొబైల్స్ ను అంగన్‌వాడీ కార్యకర్తలకి అందించన ఎమ్మెల్యే నాని**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని 348 అంగన్వాడి కేంద్రాలకు శాంసంగ్ 5జి మొబైల్స్ ను అంగన్‌వాడీ కార్యకర్తలకు, సిబ్బందికి అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. నరసింగాపురం, పైడిపల్లి, పానకం అంగన్వాడి సెంటర్లలో నూతనంగా 3 ఆయా పోస్టులను కూటమి ప్రభుత్వం నియమించింది. ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. తిరుపతి రూరల్ మండల పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తుంది. అందులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5జీ మొబైల్స్ అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.



బుధవారం చంద్రగిరి నియోజకవర్గంలోని 348 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5జీ మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంక్షేమం, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు లకు 5జీ మొబైల్ ఫోన్లను అందజేయడం జరిగిందని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న సేవలను అభినందించారు.



అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు సంబంధించిన వివరాలు నమోదు, ప్రభుత్వ పథకాల అమలులో సమర్థతను పెంచడానికి ఈ మొబైల్స్ ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మొబైల్ ఫోన్స్ సుమారుగా రూ.48 లక్షల 78 వేల రూపాయలను కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అధునాతన మొబైలు ఫోన్ లు వినియోగించుకుని రోజు వారీ విధులలో వేగం పెంచి పారదర్శకంగా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని అంగన్‌వాడీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మొబైల్ పంపిణీ ద్వారా జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుంది. నరసింగాపురం, పైడిపల్లి, పానకం అంగన్వాడి సెంటర్లలో నూతనంగా 3 ఆయా పోస్టులను కూటమి ప్రభుత్వం నియమించింది. ఎంపికైన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సిడిపిఓ మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# వెంకటగిరి ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆంధ్ర క్రీడాకారులు

**14వ జాతీయ అంధుల జూడో పోటీలలో పథకాల పంట పండించిన ఏపీ జట్టు**

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్



ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ గంగానగర్‌లో జరిగిన 14వ జాతీయ అంధుల జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో సత్తా చాటి, పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులను మరియు విజేతలను ఆయన అభినందించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన రాష్ట్ర క్రీడాకారులు రాజస్థాన్ వేదికగా జరిగిన జాతీయ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 11 మంది క్రీడాకారులు పాల్గొనగా..1 బంగారు పతకం గోల్డ్, 6 వెండి పతకాలు శిల్వర్, మరియు 2 కాంస్య పతకాలు బ్రోనజ్, సాధించడం మన రా(ష్టానికి గర్వకారణం. ముఖ్యంగా ఈ అసోసియేషన్ వ్యవస్థాపకులు మరియు అంతర్జాతీయ క్రీడాకారుడు ముప్పాళ్ళ.శేషగిరి మన వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడం నాకు ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది. అంధత్వాన్ని జయించి, క్రీడల్లో రాణిస్తూ పది మందికి ఆదర్శంగా నిలుస్తున్న వీరిని మనమందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అంధ క్రీడాకారులకు ప్రభుత్వం తరపున మరింత సహకారం అందేలా కృషి చేస్తాను అని తెలిపారు...

## గోను నరసయ్య పాళెంను కోమిటి గుంట రాజు పాళెంలో కలపాలని వినతి

ప్రజాభూమి ప్రతినిధి–రాపూరు



మండలం పరిధిలోని వేపినాపి పంచాయతీ నందు భాగమైనటువంటి గోను నరసయ్య పాళెం ను వేరు పరిచి సైదాపురం మండలం పరిధిలోని కోమటికుంట రాజుపాలెం పంచాయతీ నందు కలుపవలసిందిగా బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఏవో దశరథ రామిరెడ్డి కినిఆల్ ఇండియా ఎస్ సి,ఎస్.టీ,బిసి, అండ్ మైనారిటీ,జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినారు.ఇందులో భాగంగా ప్రజా సౌకర్యాలు దృశ్య నిత్యవసర సరుకులకు,తదితర పనుల కొరకు వెళ్లేందుకు వేపినాపి సచివాలయం కు గోను నరసయ్య పాళెం సుమారు 8కిలోమీటర్లు ఉంటుందని అందులో కొంత భాగం ప్రమాదకరమైన తెలుగు గంగా కట్ట వెంబడి వెళ్ళవలసిన పరిస్థితి ఉన్నందున గ్రామస్తులు పడుతున్న సమస్యలను గుర్తించిన పెద్దలు ఆల్ ఇండియా ఎస్ సి,ఎస్.టీ,బిసి, అండ్ మైనారిటీ,జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర,ఉపాధ్యక్షులు,వేగురు విజయ్ కుమార్,సింగర్ చనుమురు క్రాంతి గోను నరసయ్య పాళెం కు చేరుకుని గ్రామస్తులతో సమీక్ష సమావేశంను ఏర్పాటు చేసుకొని.అంతరం గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు.తక్షణమే స్పందించి గోను నరసయ్య పాళెం ను కోమిటి గుంట రాజు పాళెం లో కలపాలన్నారు.పక్షంలో కార్యాచరణ ప్రకటించి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండాపురం వెంకటేశ్వర్లు,జిల్లా బిసి విభాగం అధ్యక్షులు అత్తి గోపాల్ యాదవ్,దయాకర్,గోనునరసయ్య పాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.



## చోరీ కేసులో ముద్దాయి అరెస్టు 50,500 వేల నగదు స్వాదీనం

**ఎస్ఐ శ్రీరాములను అభినందించిన జిల్లా ఎస్పీ**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నేర విభాగం




తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పరిధిలోని రామకృష్ణ నగర్, ఓటేరు నివాసి 19వ తరికన ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన ఇంటిలో దొంగతనం కేసు నమోదు చేసిన పోలీసులు. తిరుపతి రూరల్ డిఎస్పి బేతపూడి.ప్రసాదరావు ఆదేశాల మేరకు ఎంఆర్ పల్లికి చిన్న గోవిందు సూచనల మేరకు ఎస్సై శ్రీరాములు దర్యాప్తు ప్రారంభించారు. అందులో భాగంగా సాయి, శ్రీరాములు, శాఖ చక్యంగా వ్యవహరించి ఈ కేసులో దొంగతనంకి పాల్పడిన నిందితులను అరెస్టు చేశారు. సీఐ చిన్న గోవిందు తెలిపిన సమాచారం మేరకు ముద్దాయి తిరుపతిలోని కొర్లగుంటకు చెందిన బద్దనల హరి, తండ్రి అప్పన్న, పోలీసులకు రాబడిన సమాచారం మేరకు 24వ తేది ఉదయం 09:30 గంటల సమయంలో తనపల్లి సమీపంలో అరెస్టు చేసి ముద్దాయి వద్ద నుండి నగదు రూ.50,500/– రూపాయలు స్వాధీన పరచుకున్నారు. మిగిలిన నగదు ఎక్కడో పడిపోయింది అని బంగారు ఆభరణాలను ఒక ఆడ మనిషికి ఇచ్చినారు అని తెలిపినారు. ఈ కేసుకు సంబంధించి ఎస్సై శ్రీరాములు అతని బృందం, ప్రసాద్, తిరుపతి రెడ్డి, ఆరిఫ్ లను ఎస్పీ వారిని అభినందిస్తూ..వారికి అవార్డ్ రివార్డులను ప్రకటించినట్లు సిఐటి చిన్న గోవింద్ మీడియా సమావేశంలో తెలిపారు.

# రాత్రి పూట, మద్యం సేవించి వాహనాలు నడపవద్దు - జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

## మీడియా మిత్రులకు రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసిన పోలీసు శాఖ



### జిల్లా ఎస్.పి సుబ్బరాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
రాత్రిపూట, మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దు అని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద చూస్తే చాలామంది హెల్మెట్లు లేకుండా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఒకటిన్నర కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్ బెంగళూరు వంటి మహానగరాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారు తప్పకుండా హెల్మెట్లు ధరిస్తున్నారని డబల్ రైడ్ చేసేవాళ్ళు కూడా ఇద్దరు హెల్మెట్ ధరిస్తున్నారని అన్నారు. మహా నగరాలతో పోల్చుకుంటే మన జనాభా ఐదు నుంచి ఆరు లక్షల ఉంటుందని అయినా కూడా మనం హెల్మెట్లు ధరించడం లేదని అన్నారు. ఓవర్ స్పీడు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ ద్వారా ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. చాలామంది బయట ప్రాంతాల నుంచి సిక్స్ సీటర్స్ సెవెన్ సీటర్స్ వెహికల్స్ లో వస్తున్నప్పుడు ఓన్ గా డ్రైవింగ్ చేస్తుండడం, నిరంతరంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముఖ్యంగా ప్రాణాలు పోతున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తిరుపతి జిల్లాలో నేషనల్ హైవే స్ అధికంగా ఉండడంతో తరచూ యాత్రికులు ఎక్కువగా వస్తుండడంతో ఇక్కడ ప్రమాదాలు అధికంగా శాంభవిస్తున్నాయని కార్లలో వచ్చేవారు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని. రాత్రిపూట 11 దాటితే అసలు డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మద్యం తాగి అసలు డ్రైవింగ్ చేయరాదని అన్నారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ అందరికీ కుటుంబాలు ఉంటాయని కనుక డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మీడియా మిత్రులకు పోలీస్ శాఖ వారి తరపున హెల్మెట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందిస్తున్నామని, మీరు మీడియా హెల్మెట్ వాడకం మరియు రోడ్డు ప్రమాదాల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

# ఘనంగా నగరి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం





ప్రజాభూమిప్రతినిధి – నగరి
ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సభ్యులు బుధవారం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సమక్షంలో ఘనంగా ప్రమాస్వీకారం చేశారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి కన్వీనర్, సభ్యులు డాక్టర్ ప్రభావతి, నగరి ఆర్ డి ఓ అనుపమ,వేణు, వాసుదేవన్, మీరా ఆర్,వెంకటకృష్ణా రెడ్డి, రామచంద్ర, ముని జయకుమార్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నూతన ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా



ఆస్పత్రికి గల నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నూతన కమిటీ ద్వారా త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు.
తారు రోడ్డు పనులకు భూమి పూజానినినగరి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఇందిరమ్మ ఇండ్లుకు సుమారు రూ.14.40 లక్షలు రూపాయల వ్యయంతో నిర్మించినున్న తారు రోడ్డు నిర్మాణం పనులకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా రోడ్డు సౌకర్యం లేక తమకు ఇబ్బందిగా ఉందని స్థానికులు పోరాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ఈ మార్గంలో రవాణా సదుపాయాలు మెరుగుపడుతాయన్నారు. దీంతో స్థానికులు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ళుకు రోడ్డు సౌకర్యం లేక శతాబ్ద కాలంగా నరక యాతన అనుభవిస్తున్న తమ కాలనీ వాసులు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే చొరవ తీసుకుని బిటి రోడ్డు నిర్మాణంకు కృషి చేయడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. పాడి రైతులకు పశు దాణా పంపిణీ నినినగరి వెటర్నరీ ఆసుపత్రి ఆవరణలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ బుధవారం సబ్సిడీ దాణాను రైతులకు పంపిణీ చేశారు. 50 శాతం సబ్సిడీతో రైతులకు దాణాను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరి మండలం లో పైలట్ ప్రాజెక్టు దారు లింగ నిర్ధారిత వీర్యం ను ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా అందిస్తూ వున్న దాణా, పశు గ్రాసం, లింగ నిర్ధారిత వీర్యం వంటి సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పశు పోషణలో మెలుకువలపై అవగాహన కలిగి వుండాలని పాడి రైతులకు సూచించారు. అనంతరం నింద్ర, విజయపురం మండలాల్లోని పాడి రైతులకు మొంథా తుఫాన్ లోచనిపోయిన 6 పశువులకు రూ. 1.07 లక్షల పరిహారం చెక్కులను 6 గురు పాడి రైతులకు అందజేశారు. నిఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనుపమ. తాసిల్దార్ రవికుమార్. మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి. డిఇ లోకేశ్వర్ రెడ్డి.సీఐ మల్లికార్జునరావు.డాక్టర్ రామచంద్ర.డిడి గోవిందమ్మ, ఏ డి వాసు,ఏ డి మునిలక్ష్మి పతి.విఏ ఎస్ నరేష్ కుమార్, విఏ ఎస్ శివ మూర్తి, విఏ ఎస్‌సాయి సౌందర్య, విఏ ఎస్ వర ప్రసాద్,విఏ ఎస్ సుజాత. నినగరి పట్టణ అధ్యక్షులు జి. గుణశేఖర్ . కార్యదర్శి శ్రీనివాసన్.దేశమ్మ గుడి పాలకమండలి సభ్యులు మదన్ కుమార్.టిడిపి రూరల్ అధ్యక్షులు జోహార్ రెడ్డి.టిడిపి సీనియర్ నాయకులు మాజీ దేశం ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి. నారాయణస్వామి.నిఎంబి సలీం.దావీద్ రాజా. శ్రీధర్. రజిని. మనీ. చిట్టి.నిఅరుల్. మహేష్. ఆకుల అశోక్. కన్నయ్య. వడివేలు.నికేశవులు. గోపి. కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఫ్లెమింగో ఫెస్టివల్ ను అందరిని ఆకర్షించేలా నిర్వహించాలి

- జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- హాజరు కానున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు
- క్లౌడ్ మేనేజ్మెంట్ పై పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ – 2026 ను విస్తృతంగా అందరిని ఆకర్షించేలా నిర్వహించాలీ అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, డి ఆర్ ఓ నరసింహులు, సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డి ఎస్పీలతో కలిసి సమీ సమావేశం నిర్వహించారు. నిఈ సందర్భంగా




జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ – 2026 ను విస్తృతంగా అందరిని ఆకర్షించేలా నిర్వహించాలీ అని తెలిపారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం మూడు రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్‌ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పులికాట్ – నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరక్కం ఐలాండ్ , ఉబ్బలమడుగు, పెరియపాల్యం తదితర ప్రాంతాలల్లో ఏర్పాట్లు చేయుట పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమం అని ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్నారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం ఫ్లెమింగ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా నిర్వహించాలని సూచించారు. బీవి పాలెం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పర్యాటక ప్రాంతాలలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పిల్లలు వీవెంట్స్ ను తిలకించేందుకు వీలుగా ప్రత్యేక స్లాట్స్ ను ప్రణాళిక బద్ధంగా రెడీ చేసుకుని ఫెస్టివల్ ని పిల్లలు తిలకించేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జనవరి 2026 10, 11 వ తేదీలో జరిగే ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో సంబంధిత శాఖ నోడల్ అధికారులు ప్రతి పర్యాటక కేంద్రాల నందు సందర్శించి ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మెయిన్ వేదిక వద్ద క్లౌడ్ మేనేజ్మెంట్ నియంత్రణలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. వైద్య సేవలు, అంబులెన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక అధికారి ఎం. జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసీ ఈఈ సుబ్రమణ్యం, సంబంధిత జిల్లా అధికారులు పర్యాటక శాఖ సిబ్బంది, ఈవెంట్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను వెంటనే నిలిపివేయాలి - సిపిఎం డిమాండ్

## ప్రజలపై భారాలు మోపి అదానీకి లాభాలు చేకూర్చే స్మార్ట్ మీటర్లు : సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తే తీవ్ర ప్రజా ప్రతిఘటన తప్పదనీ సిపిఎం నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ నేడు ఓ ప్రకటనలో సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ మాట్లాడుతూ, తిరుపతి నగరంలో అదానీ కంపెనీ ఆధ్వర్యంలో స్మార్ట్ విద్యుత్ మీటర్లను బిగించేందుకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను సిపిఎం తిరుపతి నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, పూర్తి సమాచారం ఇవ్వకుండా కార్పొరేట్ లాభాల కోసం ఈ మీటర్లను బలవంతంగా అమలు చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం యథాతథంగా అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఇప్పటికే అనేక రా(ష్టాల్లో స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ఆ అనుభవాలను రాష్ట్ర ప్రభుత్వం కావాలనే విస్మరిస్తోందని అన్నారు. ఈ మీటర్ల ద్వారా ప్రీపెయిడ్ విద్యుత్ విధానాన్ని అమలు చేయాలనే ప్రయత్నం జరుగుతోందని, ముందుగా డబ్బులు కట్టకపోతే విద్యుత్ ఉండని పరిస్థితి పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలకు తీవ్రమైన అన్యాయమని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ లాభాల కోసం అమ్మే సరుకుకాదు, అది ప్రజల మోలిక హక్కు అని సిపిఎం స్పష్టమైన వైఖరి అని తెలిపారు. అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల లాభాలు చేకూర్చేందుకు ప్రజలపై భారాలు మోపడం సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అంగీకరించదనీ అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉంచి, ప్రజలకు చౌకగా, నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యతను విస్మరించి కార్పొరేట్లకు లాభాల వేదికగా మార్చడం ప్రజా వ్యతిరేక విధానమని తీవ్రంగా విమర్శించారు. ప్రజల అనుమతి లేకుండా, చట్టబద్ధ ప్రక్రియలు పాటించకుండా స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని రాష్ట్ర మంత్రి చెప్పిన మాటలను కూడా లెక్కచేయకుండా అధికారులు వ్యవహరించడం ప్రజలపై దౌర్జన్యమేనని అన్నారు. తిరుపతి నగరంలో ఎక్కడైనా ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రయత్నిస్తే, దానిని ప్రజాస్వామ్య పద్ధతుల్లో అడ్డుకుంటామని, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఉద్యమిస్తామని కే. వేణుగోపాల్ హెచ్చరించారు. మారుతీ నగర్ ప్రాంతంలో కొంతమంది ప్రజల అనుమతి కూడా లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించడానికి సామాగ్రి తో సహా దిగబడి బిగినిస్తుండగా ప్రజలందరూ వ్యతిరేకించడంతో అక్కడి నుంచి వెళ్లారని ఎలా ప్రజలందరూ ఈ మీటర్ల బిగింపును వ్యతిరేకించాలని విద్యుత్ బారాల నుండి బయటపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలపై బలవంతపు విధానాలు అమలు చేస్తే తీవ్ర ప్రజా ప్రతిఘటన తప్పదని స్పష్టం చేశారు.

# రాష్ట్ర వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు
రాష్ట్ర వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విద్యార్థి లోకంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ బి.యోగానంద రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాడుతూ..పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగాన్ని రాష్ట్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడంలో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల హక్కుల కోసం, యువత అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తూ..పార్టీకి మరింత శక్తిని అందించాలని ఆకాంక్షించారు. రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో మరింత రాణించాలని వారు మన స్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించిన ఆర్కే విద్యాసంస్థలు

## అంబరాన్ని అంటిన క్రిస్మస్ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – నేర విభాగం తిరుపతి
ఆర్‌కే విద్యాసంస్థల ఆధ్వర్యంలో వీక్ష మరియు వినాయక క్యాంపస్‌లలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లను క్రిస్మస్ అలంకరణలతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి.రామకృష్ణ రెడ్డి, మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, సేవాభావానికి ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధించిన మానవత్వ విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. సంస్థ డైరెక్టర్ ఆర్‌కే విమల మాట్లాడుతూ..అన్ని మతాలు, అన్ని మాటలు మానవత్వం వైపే దారితీస్తాయని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని పేర్కొంటూ..పండుగలు మనల్ని మరింత దగ్గర చేసే శక్తిని కలిగి ఉన్నాయని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ.. పండుగల ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, సాంస్కృతిక అవగాహన పెరుగుతుందని అన్నారు. విద్యతో పాటు జీవన విలువలు కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు సాంటా క్లాజ్ వేషధారణలో సందడి చేయగా..క్రిస్మస్‌కు సంబంధించిన స్కిట్లు, నృత్యాలు, గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి నిర్వహించిన కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి...

# నో హెల్మెట్....నో పెట్రోల్ - నో పోలీస్ నో హెల్మెట్

- అధికారులు ఉంటే నియమాలే అమల్లోకి
-అధికారులు లేకుంటే నియమాలు నిద్రలోకి
-అధికారులు లేకపోతే యథావిధిగా పెట్రోల్ సరఫరా
- ప్రజలు భద్రత పెట్రోల్ బంకు యజమానులకు కాన రాధా




ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట(దొరవారిసత్రం)
హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే పెట్రోల్ ఇవ్వకూడదన్న నిబంధన తిరుపతి జిల్లాలో అందరికీ తెలిసిన విషయమే. కానీ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఈ నిబంధన అమలు అధికారుల ఉనికి మీదే ఆధారపడుతున్నట్లు కనిపిస్తోంది. పోలీసులు లేదా ఇతర అధికారులు పెట్రోల్ బంక్‌ల వద్ద ఉన్న సమయంలో కొంతసేపు హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ నిలిపి వేస్తున్నారు. అయితే అధికారులు వెళ్లగానే, మళ్లీ యథావిధిగా హెల్మెట్ లేకపోయినా పెట్రోల్ సరఫరా కొనసాగుతోంది. దీంతో నిబంధనలు నిజంగా అమలులో ఉన్నాయా?నిలేక కేవలం చూపడానికి మాత్రమేనా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.నిరోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనను నిరంతరం, సమానంగా అమలు చేయకపోతే దాని ప్రయోజనం ఏమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ ఉన్నా లేకపోయినా నియమం ఒక్కటే ఉండాలి అమలు కూడా ఒక్కటే ఉండాలి. అప్పుడే ప్రజల ప్రాణ భద్రతకు నిజమైన రక్షణ లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఎంతో పగడ్బందీగా అమలు పరుస్తున్న నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాల్సిన బాధ్యత సదరు సూళ్లూరుపేట పోలిస్ అధికారులపై ఉందని దానికి తోడు పెట్రోల్ బంక్ యజమానులు పూర్తిగా పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజల భద్రతపై వారు కూడా చొరవ తీసుకోవాలని ప్రజలలో వ్యక్తం అవుతున్న మాటలు. నియోజకవర్గంలోని దొరవారిసత్రం మండలం, సూళ్లూరుపేట టౌన్ పోలీస్ అధికారులు విభిన్న కార్యక్రమాలు ద్వారా ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించటానికి ప్రయత్నాలు చేస్తున్నట్టే ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల ప్రకారం ప్రతి పోలీస్ అధికారి పగడ్బందీగా అమలుపరిస్తే ఖచ్చితంగా మార్పు తీసుకురావడం 100 శాతం సాధ్యమవుతుంది.

ప్రజాభూమి

జనరల్

గురువారం, డిసెంబరు 25, 2025





## జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన బాలయ్య కార్యదర్శులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్ రాజును బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, బాలాజీ లు మడకశిరలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు,బేకరీ గంగాధర్ పాల్గొన్నారు.




## పెద్దాయన రాబోయే రోజులు మనవే

### జగనన్న ఆరోగ్యం బాగుంది ఎంపీ కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలోని వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీ అవినాష్ రెడ్డిని కార్యకర్తలు, నాయకులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ప్రజలు ఎంపీ అవినాష్ రెడ్డికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, సమస్యలు వివరించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి కొన్నింటిని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరింపజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటిరోజు ప్రజలతో నేరుగా భేటీ కాగా రెండవ రోజు జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు నాయకు లు , ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వచ్చి న వారితో ఎంపీ అవినాష్ రెడ్డి జగనన్న జ్వరంతో ఉండడంవల్ల ఎవరిని కలవలేకపోతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందక ప్రజలు టిడిపి నుండి వైకాపాలో చేరడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇంకా రెడ్ బుక్ రాజ్యాంగం జరుగుతూనే ఉందన్నా రు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు కూటమి ప్రభుత్వం లో అష్ట కష్టాలు పడుతున్నారన్నారు.

## అహుడ అధికారులతో జాయింట్ కలెక్టర్, వైస్ చైర్మన్ సమీక్ష

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం అహుడపై కలిసి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్, వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ త్వరలో పెనుగొండ, మడకశిర ఎంఐజి లేఅవుట్ లలో ప్లాట్ లకు విక్రయానికి వేలము నిర్వహించాలన్నారు. అనుమతులు పొందిన అనాథ రైజ్డ్ లేఔట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు తీసుకొని మూడేళ్లలో పనులు పూర్తి చేయని యజమానులు, డెవలపర్లకు నోటీసులు ఇవ్వాలన్నారు. అనంతపురంలో స్విమ్మింగ్ పూల్, జిమ్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ప్రణాళికపై చర్చించారు. కొనుతూరు లేఅవుట్ లో ఫ్లాట్ల విక్రయానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు ధర్మవరం పరిధిలోని కొనుతూరు లేఅవుట్ లో ఫ్లాట్ల విక్రయానికి జాయింట్ కలెక్టర్ & వైస్ చైర్మన్ ఆదేశాలతో నగరంలోని అహుడ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్ డెస్క్ ఫ్లాట్ల కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్, వైస్ చైర్మన్, సూచించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

## అరటి తోటను పరిశీలించిన నార్పల ఉద్యాన అధికారి నెట్టికంఠయ్య

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం సంజీవపురం గ్రామం లో నార్పల ఉద్యాన అధికారి నెట్టినెట్టికంఠయ్య అరటి తోటల ను బుధవారం పరిశీలించడం జరిగినది. ఇందులో భాగంగా అరటి గుత్తుల కవర్లు లేదా స్లీవ్‌లు, అభివృద్ధి చెందుతున్న అరటి గుత్తులను తెగుళ్ళు, వ్యాధులు మరియు పర్యావరణ నష్టం నుండి రక్షించడానికి మరియు పండ్ల నాణ్యత మరియు దిగుబడిని మెరుగుపరచడానికి చాలా అవసరం. అవి పండించడాన్ని వేగవంతం చేసే మైక్రోక్లైమేట్‌ను సృష్టిస్తాయి, ఎండలో కాలడం లేదా రాలిపోవడం వల్ల వచ్చే మచ్చలను నివారిస్తాయి మరియు గుత్తుల బరువును 20-30% గణనీయంగా పెంచుతాయి.



కావున ఉద్యాన శాఖ ద్వారా అరటి కాయలకు కవర్లు వేయడం ద్వారా ఒక ఎకరాని కి 10000/- రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. గరిష్టంగా 5 ఎకరాల వరకు ఇవ్వడం జరుగుతుంది. కావున ఆసక్తి గల రైతులు సమీప రైతు సేవ కేంద్ర ము లేదా ఉద్యాన అధికారి వారిని 8008374669 సంప్రధించవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమం లో హెచ్ ఈ ఓ రామాంజనేయులు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాంగ్లాదేశ్ లో హిందువులపై మారణ హోమం

### - నిరసిస్తూ ధర్మవరంలో కొవ్వొత్తుల ర్యాలీ - భారీగా హాజరైన ప్రజలు

ప్రజాభూమి, ధర్మవరం




బంగ్లాదేశ్ లో దీపూ చంద్రదాస్ (27) పై జరుగుతున్న మారణ హోమాన్ని నిరసిస్తూ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టణ ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ కొవ్వొత్తుల ర్యాలీ కాలేజీ సర్కిల్ నుంచి ప్రారంభమై కళా జ్యోతి సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి అంబేద్కర్ విగ్రహానికి చేరుకొని అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. హిందూ హేతర దేశాలలో హిందువులపై పైశాచికంగా అనగదొక్కడంలో భాగంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేమమైన చర్య అన్నారు. బంగ్లాదేశ్ ను హిందూ యువకున్నీ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు పట్టుకొచ్చి బట్టలు లేకుండా ఊడదీయడమే కాకుండా ఆయనపై పెట్రోల్ పోసి తగలబెట్టి ఘోరంగా చంపేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెక్యులరిజం అనేది పేరుకు మాత్రమే ఉందని కొన్ని దేశాలకు సెక్యులరిజం అర్థం కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. గత ఐదారేళ్లుగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి మత వాదుల చేతిలో హిందువులు అనగదొక్కబడుతున్నారన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొనాలని ప్రతి ఒక్కరం ఐక్యంగా ఉంటూ ప్రజాస్వామ్య బద్ధంగానే ప్రతిఘటించి మనల్ని మనము కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు.




ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్, విశ్వ హిందూ పరిషత్, హిందూ సోదరులు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

### ధర్మవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సదుపాయాల లోపంపై

## హరీష్ బాబు ఆకస్మిక తనిఖీ

### మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లిన హరీష్ బాబు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణం గాంధీనగర్లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం) మౌలిక సదుపాయాల లోపం, వైద్య సేవలలో నిర్లక్ష్యం, రోగులకు తగిన సేవలు అందక పోవడం వంటి అంశాలు వెలుగులోకి రావడంతో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం అక్కడికి వెళ్లి ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు తగ్గట్టు పడ కలు ఉన్నప్పటికీ వినియోగం లేకుండా ఉండటం, వైద్యులు లేకపోయినా కనీసం ఆ శాఖ, ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకోకపోవడం వల్ల



సిబ్బంది అవలంబిస్తున్న నిర్లక్ష్యంపై మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొన్ని వైద్య పరికరాలు ఉపయోగంలో లేకపోవడం, వైద్య సిబ్బంది అలసత్వం కూడా అక్కడ కొట్టొచ్చినట్లు కనిపించింది. సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడం, రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి రావడం వంటి లోపాలను హరీష్ బాబు స్వయంగా క్షేత్రస్థాయిలో గమనించారు. ఈ పరిస్థితిపై వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ)తో పాటు ఉన్నత ఆరోగ్య శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు నాణ్యంగా, సమయానికి అందించాల్సిన బాధ్యత అధికారులదేనని, ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగించాల్సిందేనని, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలన్నారు. ఈ అంశాన్ని హరీష్ బాబు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి పూర్తిగా వివరించగా, ఈ ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని హరీష్ బాబు తెలిపారు. త్వరలోనే ఈ ఆసుపత్రిలోని సమస్యలన్నీ పరిష్కారమవుతాయని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, క్షేత్రస్థాయిలో సమస్యలు కనిపిస్తే వాటిని వెంటనే పరిష్కరించడమే తమ బాధ్యత అని హరీష్ బాబు అన్నారు.

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులు దురదృష్టకరం

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై దాడులు జరగడం దుర దృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 18న చంద్రదాస్ దీపు ని కొట్టి సజీవ దహనం చేయడం అత్యంత అమానుషం అన్నారు. హిందువుల ఛాంపియన్ అని చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం మౌనంగా, నిస్సహాయతతో ఉండడం శోచనీయమని, సామ దాన భేద దండోపాయాలు ప్రయో గించి, అంతర్జాతీయ సమాజం నుండి ఒత్తిడి తెప్పించాలన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని టిడిపి కూటమి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జీఓ 590 ని ఉపసంహరించు కోవాలన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా ఇప్పటికీ అర్హులకు కొత్త పెన్షన్ రాలేదని, అర్హులందరికీ సంఖ్యతో సంబంధం లేకుండా పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బా రెడ్డి, ఉత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలాపురం, బోడే నాయక్ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజాభూమి




పెద్ద దోర్నాల మండలం బొమ్మలాపురం, బోడె నాయక్ తండ గ్రామా లలో వ్యవసాయ అధికారి డి. జవ హర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్ర మం జరిగింది.మండల వ్యవసాయ అధికారి డి.ఈకార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారిడి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి గ్రామ స్థాయి లో కార్య చరణ ప్రణాళిక తయారు చేయడం జరిగింది అన్నారు.ఈప్రణాళికనీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయడం, అగ్రి టెక్ ద్వారా ప్రతి రైతుకు విశిష్ట నమోదు సంఖ్య యూనిక్ ఐడి నమోదు చేయడం యూనిక్ ఐడి ద్వారా రైతులకు ప్రతి పథకం అనుసంధానం చేయడం జరుగుతుంది అని తెలిపారు. రైతులకు 80% రాయి తి పై కిసాన్ డ్రోన్ గ్రూప్ ద్వారా అందించడం, 100% రాయితిపై ఎస్సీ ఎస్టీ రైతులకు బిందు పరికరాలు ఇవ్వడం



జరుగుతుంది అన్నారు.10 ఎకరాల లోపు పొలం ఉన్న ప్రతి రైతుకు 90% రాయి తి పై బిందు పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతుల పంటలకు విలువ పెరగడం కొరకు ప్రతి నియోజకవర్గం స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను ప్రభుత్వంవారు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి మద్దతుగా పీఎం పసల్ భీమాయోజన, వాతావరణం అందరిత భీమాపథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే పొగాకు పంట నిషేధం చేయడం జరిగింది కాబట్టి రైతులు పొగాకు పంటకు బదులుగా మొక్కజొన్న,జొన్న, బొబ్బర్లు,మినుము పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. రబీ కాలం లో సాగు చేసిన మొక్కజొన్న,జొన్న,శెనగ, మినుము,బొబ్బర్లు,మిరప పంటలనుఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వి ఏ ఏ పరిపూర్ణ,రైతులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన బొచ్చు కోటిరెడ్డి



పెద్ద దోర్నాల ప్రజా భూమి

క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా పెద్దారవీడు మండలం, దోర్నాల మండలం క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు పెద్దారవీడు మండలం బి జె పి మాజీ అధ్యక్షులు బొచ్చు.కోటిరెడ్డి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బొచ్చు కోటిరెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభువుచూపిన మార్గం,శాంతి,సహనం,ప్రేమ మార్గాలలోప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ పండుగ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బొచ్చు కోటిరెడ్డి ఆకాంక్షించారు.క్రిస్మస్ పండగ మీ జీవితాల్లో కొత్త ఆనందాన్ని ప్రతి ఒక్కరు పంచుకోవాలని అన్నారు.ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోటిరెడ్డి కోటిరెడ్డి ఆకాంక్షించారు.

### వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని

## రైతుల సమస్యలకు పరిష్కారం చూపే అగ్రిటెక్ స్టార్టప్ లను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించుకుని రైతుల సమస్యలకు పరిష్కారం చూపే అగ్రిటెక్ స్టార్టప్ లను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అగ్రిటెక్ స్టార్టప్ లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం నుంచి అవసరమైన రుణాల మంజూరు, సబ్సిడీ, ఉత్పత్తులను ప్రమోట్ చేయడం లాంటి సహకారం ఇస్తామన్నారు. బయో హెల్త్, క్రాప్ హెల్త్ మానిటరింగ్, ఫర్టిలైజర్ యూసేజ్, మైక్రో ఇన్నోవేషన్ మానిటరింగ్, తదితర స్టార్టప్ లు, ఎఫ్పిఓలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని, వారికి హార్టికల్చర్ శాఖ ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. వివిధ స్టార్టప్ ల కోసం అవసరమైన డిపిఆర్ లు తయారు చేయాలన్నారు. స్టార్టప్ ల ఆలోచన బాగుంటే తగిన రుణాలు ఇప్పించాలని ఎల్డీఎంని ఆదేశించారు. పంట వేసినప్పటి నుంచి



హార్వెస్టింగ్ వరకు అవసరమైన స హ కార ం అ ందించాలన్నారు. అగ్రిటెక్ స్టార్టప్ ల ప్రొడక్ట్ బాగుంటే మార్కెటింగ్ క్రియేట్ చేయగలగాలని, అలాంటి కంపెనీలను గుర్తించాలని, కంపెనీలు, రైతులు లబ్ధి పొందాల న్నారు. ఈ సందర్భంగా పలు వురు స్టార్టప్ ల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారి ఉత్పత్తులు, మార్కెటింగ్ అవకాశాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్టార్టప్ ల ప్రతినిధులు వారి ప్రోడక్ట్ లు, ఆలోచనలు, తదితర అంశాల గురించి వివరించగా, ఈ సమావేశం ప్రతినెలా జరుగుతుందని, ఇందులో ఎవరైనా వారి సమస్యలు తెలియజేయవచ్చని, వారికి తగిన సహకారం అందజేస్తామన్నారు. కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ (కెపిసి)లో పురోగతి బాగుందని, మరింత పురోగతి సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది రబీ సీజన్ లో ఇప్పటివరకు 64,589 హెక్టార్లలో పంటలు సాగు చేయడం జరిగిందని, 60 శాతం పంటల సాగు జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో యూరియా, డిఏపి, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయిలో చూపించిన విధంగా స్టాక్ నంబర్ తప్పు ఉండకుండా చూసుకోవాలన్నారు. వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ పరిధిలో పీఎంఎఫ్ఎంఈ కింద పురోగతిని మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో హెచ్వోడీలు సిబ్బందికి ప్రతిపాదనలు తయారు చేయడంపై శిక్షణ ఇవ్వాలని, వ్యవస్థాపకులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయిల్ ఫామ్, నేషనల్ బ్యాంబో మిషన్ కింద కేటాయించిన లక్ష్యాలను దృష్టి పెట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. పశు రైతులకు పీకేసిసి కార్డులను మంజూరు చేయించాలని, వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయించాలని, నెల రోజుల్లోపు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. మార్కెటింగ్ శాఖ పరిధిలో ట్రేడర్స్ తో మాట్లాడి ప్రైవేట్ వారు గోడౌన్లు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ఎంపీఎఫ్సీ గోడౌన్లకు అప్రోచ్ రోడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎంఐపీ, సిరికల్చర్, ఏపీసీఎన్ఎఫ్ ల పరిధిలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు 2026- 27 కు సంబంధించి వివిధ పంటల పంట రుణాలకు సంబంధించి ఎంతెంత ఇవ్వాలనే దానిపై జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ నిర్వహించి, ఏఏ పంటలకు ఎంత రుణం ఇవ్వాలనే దానిపై నిర్ణయించగా, వివరాలను ఎస్ఎల్బీసీ కమిటీకి పంపించనున్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, ఆత్మా పీడీ పద్మలత, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డీఆర్డీఏ పిడి శైలజ, ఫిషరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, సిరికల్చర్ అధికారి మేతాజ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

పోలీస్ ఆధ్వర్యంలో మండలంలోని రామవరం గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వైద్య సేవలు పొందిన ప్రజలు పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెలేరుపాడు మండలంలోని రామవరం గ్రామంలో బుధవారం వెలేరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిచే ఉచిత మెఘా క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కుకునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, కుకునూరు ఎస్ ఐ రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెలేరుపాడు మండల ఎస్ ఐ పి. నవీన్ కుమార్ మాట్లాడుతూ, ఏజెన్సీ గ్రామాలలో పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారుఅని, అదేవిధంగా వారికి ఆరోగ్యం పట్ల కొంత అవగాహన తక్కువ ఉండటం వలన ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అనారోగ్య పాలు అవుతూ ఉంటారుఅని,వారి కొరకు ఉచిత మెఘా క్యాంపు శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఏజెన్సీలో ఉచిత మేఘా వైద్య క్యాంపు పెట్టాలని కోరగా జంగారెడ్డిగూడెం వాసవి క్లబ్ సహాయంతో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిని కోరగా వెంటనే స్పందించి వారు ఇక్కడి రావడం జరిగిందిఅని అన్నారు.అనంతరం హాస్పిటల్స్ సిబ్బంది మేఘా క్యాంపుకు వచ్చిన మూడు వందల మంది పేషెంట్లకు అన్ని పరీక్షలు చేసి వారికి ఏమేమి మందులు కావాలో అన్ని అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆశ్రమ హాస్పిటల్ వైద్య నిపుణులు జనరల్ మేడిశన్, స్త్రీల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చెవి, ముక్కు, గొంతు, ఎముకల,చర్మ వ్యాధుల వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ మేఘా వైద్య క్యాంపుకు వొచ్చిన వారికీ బిపి, షుగర్, ఈసీజీ, స్త్రీల



ముందస్తు గర్భాశయ వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. మండలంలోని వర్తక సంఘదారులు ఎస్ ఐ పి. నవీన్ కుమార్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. మండలంలోని వివిధ పార్టీల చెందిన రాజకీయ నాయకులు మాట్లాడుతూ, మెఘా వైద్య శిబిరం గురించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా క్యాంపును నిర్వహించిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశా రు. గతంలో 2010, సంవత్సరంలో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య క్యాంపు నిర్వహించారు. మరల ఇప్పుడు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు పోలీసు సిబ్బంది రాంప్రసాద్,మురళి,ప్రసాదు దుర్గాప్రసాద్, సురేషు, మహిళా కానిస్టేబులు భవాని, సుబ్బలక్ష్మి, వెలేరుపాడు ఆర్యవైశ్య మండల ప్రసిడెంట్ మామిడి. హరి బాబు, శ్రీహరి, కర్పూరపు గోపాలకృష్ణ, పాలడుగుల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐది త్యాగాల చరిత్ర




ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు

భారతదేశ గడ్డపై మహా జ్వాలా పోరాటాల త్యాగాల చరిత్ర కలిగినది సిపిఐ పార్టీ అని ఆ పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల వేడుకలను సిపిఐ కుక్కునూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కుంటున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ శాఖలో కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేస్తున్నారు బుధవారం సీతారామ నగరంలో శాఖ కార్యదర్శి కొమ్ము హుస్సేన్ అధ్యక్షతన ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్లో సిపిఐ ఆవిరావేం జరిగిందని అన్నారు దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. వేలాది మంది అమర త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు ఈ వంద సంవత్సరాలు ఉద్యమాలను పోరాటాలను విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సిపిఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అయితే సురేష్ బాబు ఎం వెంకటాచారి కూరాకుల బాబురావు రమణయ్య బిక్షం పాపారావు సోమరాజు వెంకట్ ఎర్రయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలకు, ప్లానింగ్‌కు వ్యత్యాసముంటే చర్యలు తప్పవు

-కమిషనర్ రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

నగరంలో నిర్మాణ దశలో ఉన్న భవనాలకు, వాటి ప్లానింగ్‌కు మధ్య వ్యత్యాసం ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. బుధవారం ఉదయం గాంధీనగర్ 4, గాదాలమ్మ నగర్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను తనిఖీ చేశారు. వివిధ భవనాలకు సంబంధించి కొలతలను పరిశీలించారు. బహుళ అంతస్తు భవనాలు నిర్దేశిత ప్లాన్ ప్రకారం నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మాట్లాడుతూ.. ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, పి.శ్రీనివాస్, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# మర్లగూడెం రిజర్వ్ ఫారెస్ట్‌లో మహిళ మృతదేహం

## పోలీసుల దర్యాప్తులో సరిపల్లెకు చెందిన మహిళగా గుర్తింపు.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

మండలంలోని మర్లగూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో గుర్తుతెలియని మహిళ మృతదేహం బయట పడింది. రిజర్వ్ ఫారెస్ట్ లో పశువుల మేపడానికి వెళ్లిన కొందరు పశువుల కాపరులకు బుధవారం ఉదయం ఒక మహిళ మృతదేహం కంటపడటంతో సమాచారాన్ని బుట్టాయగూడెం పోలీసులకు అందించారు. పశువుల కాపర్లు ఇచ్చిన సమాచారంతో బుట్టాయగూడెం ఎస్సై డి. దుర్గా మహేశ్వర రావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని, తమ విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో మృతదేహం సరిపల్లికి చెందిన ఒక మహిళదని తెలుస్తుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొయ్యలగూడెం మండలం సరిపల్లికి చెందిన పామర్తి శిల్పా రాణి (25) భర్త వెంకటేశ్వరరా వు రెండు సంవత్సరాల క్రితం మరణించడంతో నల్లజర్ల



మండలం పోతవరం నుండి తన ఇద్దరు కుమార్తెలతో సరిపల్లిలోని పుట్టింటికి చేరింది. ఇటీవల జీవనోపాధి కోసం జంగారెడ్డిగూడెం చేరుకుని, ఒక అద్దె ఇంట్లో, చిన్న కుమార్తెతో కలసి నివసిస్తుంది. శిల్పారాణి తన పెద్ద కుమార్తెను హాస్టల్లో ఉంచి, చదివిస్తుందని సమాచారం. నాలుగు రోజుల క్రితం బయటకు వెళ్లిన శిల్పారాణి తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీనితో జంగారెడ్డిగూడెంలో శిల్పా రాణి నివసిస్తున్న ఇంటి యజమాని



సమాచారాన్ని శిల్పారాణి తండ్రికి తెలిపి, ఆమె చిన్న కుమార్తెను మృతురాలి తండ్రికి అప్పగించారు. కాగా బుట్టాయిగూడెం మండలం, మర్లగూడెం రిజర్వ్ ఫారెస్ట్‌లో బుధవారం ఉదయం పశువుల కాపరుల కంటపడిన మృతదేహం జంగారెడ్డిగూడెంలో కనిపించకుండా పోయిన శిల్పా రాణిదని పోలీసులు ధృవీకరించారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిరాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా పార్లమెంటరీ కమిటీలో కొత్తపేట నియోజకవర్గ ప్రతినిధులకు అవకాశం





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ కమిటీలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను వివిధ హోదాల్లో నియమించారు. పార్టీ బలోపేతం, ప్రజాసమస్యలపై పోరాటం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఈ నియామకాలు జరిగినట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు ముత్యాల బాబ్జిని ఉపాధ్యక్షుడిగా, మారిశెట్టి వెంకటేశ్వర్లును మరో ఉపాధ్యక్షుడిగా నియమించారు. అలాగే వంటిపల్లి సతీష్‌ను కార్యనిర్వాహక కార్యదర్శిగా, మాసాభత్తుల ఆనందరావు ను అధికార ప్రతినిధిగా, వక్కపట్ల లక్ష్మీ సువర్చలను కార్యదర్శిగా, రెడ్డి శ్రీనివాస్‌ను మీడియా కో-ఆర్డినేటర్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ జిల్లా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, పార్టీ బలోపేతంతో పాటు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు, బలహీన వర్గాల సమస్యలపై దృష్టి సారించి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నియామకాలను స్వాగతించిన పార్టీ శ్రేణులు, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తారు రోడ్లు పనులు ప్రారంభించిన సర్పంచ్ చిన్నవ రాజు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజక వర్గం ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామ పంచాయతీ ఏటిమేరక గ్రామం నుండి ఉప్పలగుప్తం వరకు తారు రోడ్డు పనులను ప్రారంభిస్తున్న స్థానిక సర్పంచ్ మరియు సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, స్థానిక ఎంపీటీసీ చిక్కం త్రినాథ బాలసుబ్రమణ్యం మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్


ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమ మూర్తి క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని క్రైస్తవులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ ప్రేమ, సేవ, త్యాగం, క్షమ, కరుణ వంటి అత్యుత్తమ జీవన మార్గాలను మానవ జాతికి అందించి, ఇతరుల కోసం జీవించడం అనే గొప్ప సందేశాన్ని నేర్పిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదన్నారు. మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని అవి అందరికీ ఆచరణీయమని ఎంపి పేర్కొన్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ



కత్వంలో కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి చేస్తున్న కృషిని ఎంపీ గుర్తు చేశారు. క్రిస్టియన్ సోదరులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నిటినీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు ఆర్థిక సాయం చేయటం, రాష్ట్రంలో చర్చిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రూప్స్, డిఎస్సి, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే క్రైస్తవ యువతకు ఉచితంగా శిక్షణ అందించటం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో క్రిస్మస్ హైటీ కార్యక్రమ నిర్వహణకు జిల్లాకు 30,000 మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాకు రెండు లక్షల చొప్పున విడుదల చేస్తున్నామని ఎంపీ వెల్లడించారు. పాస్టర్లకు గౌరవ వేతనం ప్రారంభించింది కూడా టిడిపి ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో 8,427 మంది పాస్టర్లకు 5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరి జీవితాలతో పాటు, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## నదీ కోత ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలో నదీ కోతకు గురైన ప్రాంతాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పరిశీలించారు. నదీ కోత కారణంగా విలువైన లంక భూములు, పంట పొలాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇకనైనా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నదీ కోత తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఏటిగట్టు కూడా ప్రమాదంలో ఉన్న పరిస్థితి ఉందని, దీని వల్ల రైతులకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పరిధిలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే సమగ్ర పరిశీలన చేసి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు ముందస్తు చర్యలు అత్యవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను నాయకుడికి వివరించారు.

## ఉప్పలగుప్తం లో ఫిబ్రవరి 15 నుంచి వాలీబాల్ పోటీలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

రాబోయే మహాశివరాత్రి ఉత్సవ శుభ సందర్భంగా, అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫిబ్రవరి 15 నుంచి ఫిబ్రవరి 19 వరకు వరుకు జరుగు ఆల్ ఇండియా మెన్స్ డే నైట్ అరిగెల శ్రీ రంగయ్య వాలీబాల్ టోర్నమెంట్ పోటీల ప్రారంభానికి పత్రిక సమావేశంలో పాల్గొన్న, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు దేశంశెట్టి లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి.సి.యమ్.ఎస్. చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, ఏ.యమ్.సి ఛైర్పర్సన్ అధికారి జయ వెంకటలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, రోళ్లపాలెం సోసైటీ అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకరరావు, మున్సిపల్ మాజీ అధ్యక్షులు చిక్కాల గణేష్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మోడరన్ జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షలపై సమీక్షా సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి రావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల సన్నద్ధతపై ఈ సమావేశం గత 18 రోజులుగా సెక్షన్ వారీగా నిర్వహిస్తున్నట్లు రావు తెలిపారు.బుధవారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ... మోడరన్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి,సిఇసి గ్రూప్ విద్యార్థులు సుమారు 950 మంది అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.18 సెక్షన్ల ద్వారా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో వీరికి బోధన చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం



ఫిబ్రవరిలో పబ్లిక్ పరీక్షలు జరుగ నున్న నేపథ్యంలో తల్లిదండ్రుల సహకారం కూడా క్రియాశీలకమని వ్యాఖ్యానించారు. ఇప్పటినుండి ప్రతిరోజు చాలా విలువైనదని, ఆరోగ్య పరిరక్షణ,సమయపాలనపై దృష్టి పెట్టి విద్యార్థులు ప్రిపరేషన్ కొనసాగించాలని కోరారు. ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ నందు అత్యుత్తమ మార్కులు సాధించడమే కాక, జేఈఈ, నీట్,ఈఏపీ సెట్ లో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ.... పబ్లిక్ పరీక్షల కు ముందుగా స్కీం పరీక్షలు, ప్రీ పబ్లిక్ పరీక్షలను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామ ని పేర్కొన్నారు. తమ కళాశాలలో ప్రాక్టికల్స్ ప్రిపరేషన్ కి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయ ఆగమన శాస్త్రానికి విరుద్ధంగా ప్రార్థన చేయించడం అన్యాయం

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు



పత్తికొండ ఎమ్మెల్యే కదిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ లో సర్వమత ప్రార్థనలనే ఆలయ ఆగమన శాస్త్రానికి విరుద్ధంగా క్రైస్తవ పాస్టర్ మరియు ముస్లిం మౌలతో ప్రార్థన చేయించడాన్నీ బిజెపి ధార్మిక సెల్ నుంచి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి ఏలూరు జిల్లా ధార్మిక సెల్ కో కన్వీనర్ లక్ష్మణాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు ఇదే ప్రార్థనలు సర్వ మతాలు సమాన దృష్టితో చూసినట్లయితే తక్షణమే మీరు మసీదులోనూ చర్చిలోను కూడా ఇలాంటి కార్యక్రమమే చేసినట్లయితే స్వాగతిస్తాము అని హితవు పలికారు మీరు అలాంటి కార్యక్రమం చేయగలరా కేవలం హిందూ భక్తులచే నడపబడే ధార్మిక సంస్థలు ఇలాంటి పనులు చేయడం అది ఎన్డీఏ ప్రభుత్వం లో ఎమ్మెల్యే చేయటం దురదృష్టకరం ఈ విధంగా చేసిన ఎమ్మెల్యే హిందూ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# భీమనపల్లి పాఠశాల్లో పదవ తరగతి నమూనా ప్రశ్న పత్రం తయారు

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

భీమనపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి మాదిరి ప్రశ్నాపత్రములు గిడుగు వారి కుటుంబ సభ్యులచే వితరణ శ్రీ శ్రీ రంగ రంగనాయకమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భీమనపల్లి నందు యుటిఎఫ్ రూపొందించిన 10వ తరగతి మాదిరి ప్రశ్న పత్రాలను గిడుగు సత్యనారాయణ ఆర్థిక సహకారంతో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయిని కొప్పిశెట్టి శ్రావణి ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు ముఖ్య



అతిథిగా విచ్చేసిన విశ్రాంత రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిడుగు సూరిబాబు, వరద నాగలక్ష్మి నారాయణ, గంధం నారాయణ రావులు విచ్చేసి విద్యార్థులకు మాదిరి ప్రశ్నాపత్రాలను బహుకరించారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని మండలం ప్రథమ స్థానంలో రావాలని ఆకాంక్షించారు , ఈ కార్యక్రమంలో వేటూరి వెంకటేశ్వరరావు, కామన మధుసూదన్ రావు, కృష్ణ ఆదిమూర్తి, గౌరీ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 25, డిసెంబర్ 2025

## శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దాం

### జగతికి శాంతి సందేశమిచ్చిన మహానుభావుడు ఏసు ప్రభువు

### క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి / నిడదవోలు



క్రైస్తవ సోదరులకు మంత్రి కందుల దుర్గేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణకు ప్రతీకగా నిలిచిన ఏసు ప్రభువు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచమానవాళికి శాంతియుతమైన, ప్రేమపూర్వకమైన జీవనమార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అన్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ అనే పదాలను ఉదహరిస్తూ దుష్టులను శిక్షించాలని, శిష్టులను రక్షించాలని అంటారు కానీ తనను హింసించి శిలువ వేసిన దుష్టులను సైతం కాపాడమని చెప్పిన మహానుభావుడు ఏసుప్రభువు అని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులు మెచ్చేల సేవాలందించాలి

### -దేవస్థానం చైర్మన్ రామచంద్ర రావు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

దేవస్థానానికి వచ్చే భక్తులందరూ మెచ్చేలా దేవస్థానంలో విధులు నిర్వహించే అధికారులు, అర్చక స్వాములు, సిబ్బంది సేవలందించాలని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము) కోరారు. దేవస్థానం లో జరిగిన ట్రస్ట్ బోర్డ్ సమావేశంకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస రావు మాట్లాడుతూ శాశ్వత అన్నదాన కార్యక్రమం నిర్వహణకు మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్సులు మేరకు అమలు చేయడానికి ఆ విషయం నిర్ణయం తీసుకోవాలని కోరారు. అత్యం సుబ్బయ్య అన్నదాన సత్రం శిథిలావస్థలోకి చేరుకుంటునందున ఆ సత్రమును దేవస్థానం తరపున తీసుకుని అభివృద్ధి చేసి దేవస్థానం కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరారు. సిబ్బంది శానిటేషన్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఏడు వారాల ప్రదక్షణ స్వామివారి కార్యక్రమాలను మరింత విజయవంతం అయ్యేలా చూడాలని ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

మండలంలోని దొర మామిడి లో ప్రజా హెల్త్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి దుస్తులు, పారిశుద్ధ్య పనులకు సంబంధించిన కిట్లను అందించారు. దొర మామిడి పంచాయతీ కార్యాలయం నందు బుధవారం జరిగిన కిట్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ తెల్లం రాముడు మాట్లాడుతూ ప్రజా హెల్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని, పంచాయతీ సిబ్బందిని గుర్తించి దుస్తులు, కిట్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ప్రజా హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కడిమి రాజేష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా హెల్త్ ఫౌండేషన్ ద్వారా అనేకమైన సేవా కార్యక్రమమాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 1400 మందికి కంటి ఆపరేషన్ లు చేయించినట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలలో భాగంగా పంచాయతీ సిబ్బందికి దుస్తులు, కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఆరోగ్య విషయాలలో ఏమైనా ఇబ్బందులు ఉంటే, వైద్య సహాయానికి ప్రజా హెల్త్ ఫౌండేషన్ సభ్యులను సంప్రదించవచ్చని సూచించారు. అనంతరం సర్పంచ్ బెల్లం రాముడు, ఉప సర్పంచ్ మద్దిపాటి శ్రీను లను ప్రజా హెల్త్ ఫౌండేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జి.సోమరాజు, ఫౌండేషన్ సభ్యులు దార రాజు, నార్లపాటి రాంబాబు, నాయకులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రావికంపాడు హైస్కూల్లో వినియోగదారుల దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. విద్యార్థుల చేత వినియోగదారుల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. చివరిగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సమాజంలో ప్రతి ఒక్క మానవుడు వినియోగదారుడే, చిన్న పిల్లవాడి నుంచి వృద్ధుడి వరకు అందరు వినియోగదారులే అని తెలియజేస్తూ వినియోగదారులకు హక్కులు ఉంటాయి అని తెలియజేశారు. ప్రతి వ్యక్తికి "బేరం ఆడే హక్కు" ఉంటుంది అని చెప్పారు. నాణ్యమైన వస్తువుల్ని పొందే హక్కు ఉంటుంది మరియు కల్తీ నివారించేటటువంటి బాధ్యత కూడా ఉంటుంది. "వినియోగదారుల న్యాయస్థానం" గురించి కూడా వివరించడం జరిగింది. నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లులు తీసుకోవడం తప్పనిసరి అని చెప్పడం జరిగింది మాక్సిమం రిటైల్ ప్రైస్ యం ర్ పి గురించి పిల్లలకు వివరాలు కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

## ముక్కోటి ఏకాదశి ప్రచార ఫ్లెక్సీ ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద, గోదావరి శబరి జీవనదులు సంగమతీరంలో, ఏజన్సీ ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజల ఆరాధ్య దైవమైన, రెండోవ భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీసుందర సీతారామ చంద్రస్వామి వారి ముక్కోటి ఏకాదశి వేడుకల ప్రచార ఫ్లెక్సీ నీ, ఎండోమెంట్ అధికారులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆద్వర్యంలో, బుధవారం రేఖపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామగిరి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతాయని, వేడుకలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు వస్తుంటారని, దానికి అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేశామని, ఈ ముక్కోటి పర్వదినం వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, సీతారామ చంద్ర స్వామి వారి కృపకు పాత్రులై, ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీ బాబు, ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శన్ రావు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు మూలకాల సాయికృష్ణ బీజేపీ మండల అధ్యక్షుడు ముత్యా ల రాంబాబు, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు, నాల్లారపు సత్యనారాయణ, బీరపు సూర్య ప్రకాశరావు, గుండెపూడి లక్ష్మణరావు, పోడియం శ్రీరామమూర్తి, పంకు సత్తిబాబు, ఆర్ ఐ మడకం రామకృష్ణ దేవాలయ చైర్మెన్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలను కలిసిన టిడిపి నాయకులు

### శుభాకాంక్షలు తెలిపి అభినందించిన రామచంద్రపురం పట్టణ టిడిపి శ్రేణులు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కి నూతనంగా నియమించిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి , ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు లను కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చందమామ వాసు, ప్రధాన కార్యదర్శి కవల నానాజీ, క్లస్టర్ ఇంచార్జులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కో క్లస్టర్ ఏలూరు ఏసు దాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ,పట్టణ మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల వెంకట రమణ, శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ అమలాపురం సత్యనారాయణ, బిజెపి పట్టణ ప్రదాన కార్యదర్శి కె. శ్రీనివాసు మార్కెట్ కమిటీ ట్రస్ట్ బోర్డు బెంబర్ వినోద్ చౌదరి ,దొమ్మలపాటి రాజశేఖర్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ఎలుగుబంటల లక్ష్మణ్, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మనోజ్, పట్టణ కార్యదర్శి పంపన శ్రీనివాసు, ఉమ్మడి వెంకటరమణ, బల్ల శివరామకృష్ణ ,చిక్కాల వీరస్వామి, తొగర్ శ్రీను, టేకుమూడి రామకృష్ణ, కేతశ్రీను, శిరిగినీడి ప్రసాద్, బి. రాంబాబు,కారసాల నాగేశ్వరరావు, దిగుమర్తి వీరబాబు, వల్ల రామకృష్ణ వైట్ల ప్రకాష్ రావు,కొండపల్లి విశ్వతేజ, కొండపల్లి రవికుమార్ ,వెంకట్రావు, ఎస్. సూరిబాబు, చింతాకులు ప్రకాష్ వాసంశెట్టి బాల, పనస శ్రీను, దొరై చౌదరి, నగిన మాచర్ల రావు ఆకుల రామకృష్ణ, తదితరులు కలినవారిలో ఉన్నారు.

## వర్జీనియా పొగాకు బేరన్‌ల రిజిస్ట్రేషన్ కాలపరిమితి పెంపు.

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

పశ్చిమ ఏజెన్సీలో రైతులకు వర్జీనియా పొగాకు ముఖ్యమైన సాగు పంటగా పరిగణించబడుతుంది. వర్జినియా పొగాకు పంట ఉత్పత్తి ప్రక్రియలో బేరన్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ బేరన్ లను రైతులు ముందుగా పొగాకు బోర్డు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉంటుంది. ప్రస్తుత వర్జీనియా సీజన్ కు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు ముగియడంతో కొందరు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న బుట్టాయగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు యంట్ర ప్రగడ నాగ సత్య శ్రీనివాసరావు రైతుల సమస్యనుఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు సమస్యపై స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ టొబాకో బోర్డు ఈ డి బి. విశ్వశ్రీ తో చర్చించి పొగాకు బేరన్ ల రిజిస్ట్రేషన్ గడువును మరో 20 రోజులు పొడిగించేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో ఏజెన్సీ ప్రాంత పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భరత్..! వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు

### ఆదిరెడ్డి ఈవీఎం ఎమ్మెల్యే అయితే... తమరు దేనిపై ఎంపీగా గెలిచారు


ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం



మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, మీ పార్టీ అధినేత జగన్ మెప్పుకోసం తెలుగు దేశం పార్టీ నాయకులపై, ప్రజా ప్రతినిధులపై అవాకులు, చవాకులు మాట్లాడితే సహించేది లేదని తెలుగు దేశం పార్టీ నగర మహిళా నాయకురాళ్ళు భరత్ వ్యవహార శైలి పై ధ్వజమెత్తారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, మాట్లాడుతూ ఆదిరెడ్డి వాసును విమర్శించెంత స్థాయి, రాజకీయ చరిత్ర భరత్‌కు లేదన్నారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేల మంది పేద ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు చేయూత అందిస్తున్న ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసి బురద జల్లడం హాస్యాస్పదమన్నారు. 18 నెలల్లోనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నగరంలో ఎన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. మహిళల రక్షణ కోసం మీ భద్రత మా బాధ్యత అనే కార్యక్రమం చేపట్టమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వాసు అన్ని దేవాలయ కమిటీలను నియమించారన్నారు. వైసిపి మహిళా మణుల్లారా జగన్ ప్రభుత్వంలో మహిళలపై ,బాలికలపై జరిగిన అత్యాచారాలు, హత్యాకాండలు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ మాట్లాడుతూ నగరంలో మంత్రి లోకేష్ పర్యటనలో ఆదిరెడ్డికి కుటుంబానికి ప్రజలు, మహిళల ఆదరణ చూసి ఓర్వ లేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి లోకేష్ స్వయంగా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామని స్పష్టం చేయడంతో వచ్చే ఎన్నికల్లో కూడా తనకు అవకాశం లభించదనే ఆందోళనను భరత్ చెందుతున్నాడని ఎద్దేవా చేశారు. లోకేష్ నగర పర్యటన విజయవంతం కావడం కావడం బట్టి మాజీ ఎంపీ భరత్ కు కనువిప్పు కలగాలన్నారు. మంత్రిగా, పార్టీ నాయకునిగా నిత్యం బిజీ బిజీగా ఉండే లోకేష్ నగర పర్యటన వాయిదా పడడం వెనుక ఆదిరెడ్డి తో చెడిందని అభూత కల్పనలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. తురకాల నిర్మల మాట్లాడుతూ, రాజకీయాల్లో ఉన్న భరత్ రాజకీయాలు హుందా గా చేయా లని, వ్యక్తిగత విషయాలకు వెళితే తాము కూడా వ్యక్తిగత విషయాలు మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. మీడియా సమా వేశంలో ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, బోనుఈశ్వరి, గొర్రెల రమణి, కప్పల వెలుగు కుమారి, మీసాల నాగమణి, లీలావతి, దొంగ నాగమణి, బూరా కల్పన తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకలకు అందంగా ముస్తాబైన చర్చిలు


ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ఎక్కడ చూసినా చర్చిలన్నీ వేడుకలు కోసం అందంగా, ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. విద్యుదీకరణతో మీరు మెట్లు గోలిపే కాంతులతో మెరిసేలా విద్యుదీకరణ చేశారు. ఇప్పటినుంచి క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే క్రైస్తవ సోదరులంతా నూతన వస్త్రాలు కొనుగోలులోను, షాపింగ్ లోనే బిజీ అవడంతో మార్కెట్ అంతా సందడిగా మారింది. రోడ్లన్నీ బిజీబిజీగా జనంతో కిక్కురి సాయి.

## మండలంలో క్రిస్టమస్ శోభా వైభవం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలో క్రిస్టమస్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మండల వ్యాప్తంగా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించగా, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు క్రైస్తవ సంఘాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా కనసానపల్లి సిఎస్ఐ పరిశుద్ధ పౌల్ దేవాలయంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ, నక్షత్రం భక్తులను ఆకట్టుకుంటున్నాయి. యూత్ సభ్యులు చర్చిని విద్యుద్దీప కాంతులతో ముస్తాబు చేయడంతో దేవాలయం పండుగ శోభతో మెరిసిపోతోంది.

## పురమిత్ర యాప్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించండి

### -విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

ప్రజల సమస్యలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్- "పురమిత్ర" ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ప్రజలు తమ సమస్యను అధికారులకు తెలియ చేయవచ్చని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో పురమిత్ర యాప్ పై ప్రజలందరికీ తెలియజేయాలని, వారికి విజ యవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చని, అధికారులు వెంటనే స్పందించి ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆంట్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసు కొని, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫొటోల ను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపో వడం, రెవెన్యూ, పట్టణ (ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, (డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు.

## రెవెన్యూ సిబ్బందిపై దాడిని ఖండించిన రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ .

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

రెవిన్యూ సిబ్బంది పై జరిగిన దాడిని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఖండించింది. మండలంలోని ఇనుమూరులో ఒక భూ వివాదంలో ఆర్డీవో ప్రొటెక్షన్ ఆర్డర్ ను అమలు చేయడానికి వెళ్లిన రెవెన్యూ అధికారులపై ఒక వర్గం చేసిన దాడిని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఒక ప్రకటనలో ఖండించింది. రెవిన్యూ సిబ్బందిపై దాడి చేసిన చేసిన వారి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ఈనెల 23వ తేదీన బుట్టాయగూడెం తహశీల్దార్ పి.వి. చలపతి రావు, రెవెన్యూ సిబ్బందిపై జరిగిన దాడిని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఈ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని, వారిపై నాన్ బెయిల్ బుల్ క్రింద కేసులు నమోదు చేయాలని జిల్లా యంత్రాంగము, పోలీసు శాఖలను కోరగా, 20 మంది దొషులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక

మండల పరిధిలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సిద్ధం అయ్యాయి. యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా అన్నీ మందిరాల్లో గత కొన్ని రోజులుగా విధి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. చర్చిలన్నీ రంగులతో, కొత్త హంగులతో, విద్యుద్దీపాలంకరణలో సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మేడువాయి, నెల్లిపాక, గన్నవరం, తోటపల్లి, నందిగామ, గౌరీదేవిపేట, ఎటపాక గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలకు వచ్చిన బంధువులతో సందడి వాతావరణం నెలకొంది.